అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :96 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 28 - నవంబర్- 2025

### ప్రపంచానికే ఆదర్శం మన యువత..
## వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు



ఢిల్లీ: భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. మిగతా..2లో

### కోర్టుల వద్ద మంత్రదండం లేదు, సమస్యల మూలాలను గుర్తించాలి
## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు



- ఢిల్లీ కాలుష్యంపై అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు
- కాలుష్యానికి అసలు కారణాన్ని గుర్తించాలి- అప్పుడే దాన్ని నిర్మూలించడం సాధ్యమవుతుంది

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ- ఎన్‌సీఆర్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం సమస్యపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వాయు కాలుష్యం సమస్య ఢిల్లీలో నివసిస్తున్న మిగతా..2లో

### ఇండియా కూటమిలో భారీ చీలిక
## విపక్ష ఎమ్మెల్యేలపై నీతీశ్ కన్ను
### 9 మంత్రి పదవులు వాళ్లకేనా? స్కెచ్ ఏంటి?

- జనవరి 14 తర్వాత బిహార్‌లో మంత్రివర్గ విస్తరణ
- ఖాళీగా ఉన్న 9 మంత్రి పదవులు విపక్ష ఎమ్మెల్యేలకే అంటూ ప్రచారం
- జేడీయూను అతిపెద్ద పార్టీగా మార్చుకునేందుకు సీఎం నీతీశ్ స్కెచ్



ఢిల్లీ: బిహార్‌లోని విపక్ష ఇండియా (మహాగఠ్?బంధన్?) కూటమిలో భారీ చీలిక ఏర్పడబోతోందనే కోణంలో ఇప్పుడు వాడివేడి చర్చలు జరుగుతున్నాయి. కొన్ని విపక్ష పార్టీలు లేదా కొందరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అధికార ఎన్‌డీఏ కూటమిలో చేరేందుకు రెడీ అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆ ఆలోచన ఉన్న వారిని ఆకర్షించే స్కెచ్‌ను సీఎం నీతీశ్ రెడీ చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. అటువంటి వారి కోసమే 9 మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో మహా కూటమిలోని ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ(ఐఐపీ) అధినేత, ఎమ్మెల్యే ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ మాట్లాడింది. తమ డిమాండ్లకు నీతీశ్ అంగీకరిస్తే, ఎన్‌డీఏతో కలిసి నడిచేందుకు మిగతా..2లో

### కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు



- ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది.
- కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు.

హైదరాబాద్: నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక అని మిగతా..2లో

### రిజర్వేషన్లపై కేటీఆర్ కామెంట్స్..
# సీతక్క స్ట్రాంగ్ కౌంటర్

- బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యలు చేశారు.
- బీసీల రిజర్వేషన్లను తగ్గించింది బీఆర్ఎస్ అంటూ మండిపడ్డారు.



వివరాలు 2లో..

హైదరాబాద్, నవంబర్ 27: స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను 17 శాతానికి తగ్గించిందన్న కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ ప్రచారం చేస్తున్నట్లుగా బీసీల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించి గొంతు కోసింది బీఆర్ఎస్ అని ఆరోపించారు.

### రిజర్వేషన్ల వివాదం..
## పంచాయతీ ఎన్నికపై స్టే విధించిన హైకోర్టు

- తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల హడావుడి మొదలైంది.
- పంచాయతీ పరిధిలో 300 బీసీ, 248 ఎస్సీ, 20 ఓసీ, ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉన్నారు.
- ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీ సామాజిక వర్గానికి నాలుగు పదవులు దక్కడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం

హైదరాబాద్: తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల హడావుడి మొదలైంది. ఫస్ట్ పేజ్ పోలింగ్?కు సంబంధించి నోటిఫికేషన్ రిలీజ్ కాగా ఇవాళ్టి నుంచి నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. అయితే కొన్ని చోట్ల బీసీ రిజర్వేషన్ల తో పాటు స్థానిక పరిస్థితులకు భిన్నంగా అసంబద్ధంగా రిజర్వేషన్ల కేటాయింపులు ఉన్నాయనే ఆరోపణలు ఆయా జిల్లాల్లో వినిపిస్తోంది. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా మహమూద్?పట్నం పంచాయతీ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. పంచాయతీ పరిధిలో 300 బీసీ, 248 ఎస్సీ, 20 ఓసీ, ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉన్నారు. అయితే ఇటీవల ప్రకటించిన పంచాయతీ రిజర్వేషన్లలో సర్పంచ్ పదవి ఎస్టీ జనరల్?కు




కేటాయించారు. మూడు వార్డు స్థానాలు కూడా అదే సామాజిక వర్గానికి కేటాయించారు. దీంతో కేవలం ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీ సామాజిక వర్గానికి నాలుగు పదవులు దక్కడంపై మిగతా..2లో

## ఇండోనేషియాలో మరోసారి భారీ భూకంపం..


- ఇండోనేషియాలో 6.3 తీవ్రతతో భారీ భూకంపం
- సుమత్రా దీవిలోని ఏస్ ప్రావిన్స్‌లో భూప్రకంపనలు
- భూమికి 10 కిలోమీటర్ల లోతులో కంపించిన భూమి
- సునామీ ముప్పు లేదని స్పష్టం చేసిన అధికారులు



ఇండోనేషియాలో ఈ ఉదయం భారీ భూకంపం సంభవించింది. సుమత్రా దీవిలోని ఏస్ ప్రావిన్స్ సమీపంలో భూమి తీవ్రంగా కంపించినట్లు ఇండోనేషియా వాతావరణ, క్లైమాటాలజీ, జియోఫిజిక్స్ ఏజెన్సీ (బీఎంకేజీ) వెల్లడించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.3గా నమోదైనట్లు అధికారులు ధ్రువీకరించారు. మిగతా..2లో

## బంగాళాఖాతంలో 'దిట్వా' తుపాను... '

- శనివారం నాటికి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంపై ప్రభావం చూపే సూచన
- తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక
- ప్రధాన పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ..
- మత్స్యకారులు అప్రమత్తం




ఢిల్లీ : నైరుతి బంగాళాఖాతంలో, శ్రీలంక తీరానికి సమీపంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ గురువారం తీవ్ర వాయుగుండంగా బలపడింది. మిగతా..2లో

### మతం ఏదైనా మానవత్వం
## మర్చిపోకూడదు



- మంగళగిరిలో నూర్ మసీద్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- మతం కంటే మానవత్వమే గొప్పదని కీలక వ్యాఖ్యలు
- భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు
- రాష్ట్ర, దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచన

అమరావతి : మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా మిగతా..2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు...
# కేసీఆర్ ఓఎస్‌డీని విచారించిన సిట్
### ఫోన్ ట్యాపింగ్ కేసులో వేగం పెంచిన సిట్ అధికారులు

- మాజీ ఓఎస్‌డీ రాజశేఖర్ రెడ్డిని విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రెండు గంటల పాటు కొనసాగిన విచారణ
- కొత్త సీపీ సజ్జనార్ ఆదేశాలతో దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు
- కీలక నిందితుడి రిమాండ్ రిపోర్టు ఆధారంగా మరికొందరిని ప్రశ్నించే అవకాశం



మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్‌డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ విచారణలో అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో

### మీరా రైతుల పక్షాన మాట్లాడేది..
## వైసీపీపై నాదెండ్ల సీరియస్



- రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్ధపు కథనాలు పత్రికలలో రాస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.
- కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

విజయవాడ, నవంబర్ 27: రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

## ఫోన్ ట్యాపింగ్ కేసు... కేసీఆర్ ఓఎస్డీని విచారించిన సిట్

అత్యంత కీలకంగా వ్యవహరించిన రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయగా, కీలక నిందితుడిగా ఉన్న మాజీ అధికారి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. 'బీఆర్ఎస్ సుప్రీం' ఆదేశాల మేరకే తాము పనిచేశామని రాధాకిషన్ రావు తన రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని వివరాలు రాబట్టాలని సిట్ భావిస్తోంది. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో మరికొందరు కీలక వ్యక్తులను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు

నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన 'నూర్ మసీద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జీద్‌ను ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "మంగళగిరి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం నాకు దక్కింది. నాకున్న శక్తి మేరకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సమాజంలో ఇంకా పేదరికం ఉంది, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు. తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, "2019లో దేవుడు నాకు ఒక కఠినమైన పరీక్ష పెట్టాడు. చాలామంది నన్ను ఎగతాళి చేశారు. కానీ, అదే దేవుడు నాకు శక్తిని, పట్టుదలని ఇచ్చాడు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక వరిస్తుంది. కష్టాలు అందరికీ వస్తాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి" అని యువతకు స్ఫూర్తినిచ్చారు. కాలం మారిందని, యువత చదువుపై దృష్టి సారించి భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. 2047 నాటికి దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా అందరూ పనిచేయాలని లోకేశ్ కోరారు. "మెరుగైన సమాజ నిర్మాణం కోసం నైతిక విలువలు చాలా అవసరం. ముఖ్యంగా మహిళలను గౌరవించాలి. మన మధ్య విభేదాలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తుంటారు, అలాంటి వాటికి తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలి. టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో 'దిట్వా' తుపాను... '

ఇది గురువారం సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ తుపానుకు 'దిట్వా' అని నామకరణం చేశారు. ప్రపంచ వాతావరణ సంస్థ సభ్య దేశాల జాబితా ప్రకారం యెమెన్ దేశం ఈ పేరును సూచించింది. యెమెన్‌కు చెందిన సోకోత్రా ద్వీపంలో 'దిట్వా లగూన్' అనే పేరుతో ఒక చాలా ప్రసిద్ధమైన, అందమైన ఉప్పునీటి సరస్సు ఉంది. ఇప్పుడు ఆ ప్రదేశం పేరునే, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుకు పెట్టారు. ప్రస్తుతం సముద్రంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వ్యవస్థ మరింత బలపడి తీరం వైపు కదులుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ తుపాను వాయువ్య దిశగా కదులుతూ శ్రీలంక తీరప్రాంతాన్ని దాటి, శనివారం నాటికి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరితో పాటు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం వైపునకు చేరుకుంటుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరప్రాంత ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను కదలికలను నిరంతరం గమనిస్తూ, ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసేందుకు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ సన్నద్ధమైంది. చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, గురువారం దక్షిణ తమిళనాడు, డెల్టా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తీవ్రత మరింత పెరగనుంది. ముఖ్యంగా డెల్టా, దాని పరిసర జిల్లాల్లో శుక్రవారం నాడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం నాటికి ఈ వాతావరణ వ్యవస్థ తీరం వెంబడి ఉత్తరం వైపు కదులుతున్న కొద్దీ, ఉత్తర తమిళనాడు జిల్లాల్లోనూ భారీ వర్షాలు నమోదవుతాయని అధికారులు వివరించారు.

## ప్రపంచానికే ఆదర్శం మన యువత..

## వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

## రిజర్వేషన్ల వివాదం.. పంచాయతీ

## ఎన్నికపై స్టే విధించిన హైకోర్టు

స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?పై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు.. కేవలం ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు.. ఒక సర్పంచ్, మూడు వార్డులు ఎలా రిజర్వ్ చేశారని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఒకే వార్డులో ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉంటే.. మిగతా రెండు వార్డు సభ్యులను ఎలా ఎంపిక చేస్తారన్న హైకోర్టు ప్రశ్నిస్తూ ఇక్కడ ఎలక్షన్ పై స్టే విధించింది.

## రిజర్వేషన్లపై కేటీఆర్ కామెంట్స్.. సీతక్క స్ట్రాంగ్ కౌంటర్

2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని.. కానీ 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను తగ్గించి తడిబట్టతో బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్ అంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. అబద్ధాలకు అంబాసిడర్‌గా మారి కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీలు విశ్వసించరని తెలిపారు. గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేశారని.. కానీ ఆ విధానాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. సర్పంచుల రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్రం యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. అందుకోసం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా చెప్పిందని సుప్రీం తీర్పును మంత్రి గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, దాని సిఫార్సు మేరకు మండలం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్ల నిర్ణయం జరిగిందన్నారు. ఆయా మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభాను బట్టి సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయని తెలిపారు. అందుకే కొన్ని మండలాల్లో రిజర్వేషన్లు పెరిగినట్లుగా, మరికొన్ని మండలాల్లో తగ్గినట్లుగా పైకి కనిపిస్తున్నా, స్టేట్ యూనిట్‌గా చూస్తే ఎక్కడా రిజర్వేషన్లు తగ్గలేదని వెల్లడించారు.

## ఇండోనేషియాలో మరోసారి భారీ భూకంపం..

భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. ఈ భూప్రకంపనల ప్రభావంతో ఏస్ ప్రావిన్స్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు తీవ్రంగా కంపించాయి. దీంతో ఇళ్లలో ఉన్న ప్రజలు భయాందోళనలతో బయటకు పరుగులు తీశారు. అయితే, ఈ భూకంపం వల్ల సునామీ ముప్పు ఏమీ లేదని అధికారులు స్పష్టం చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. పసిఫిక్ మహాసముద్రంలోని 'రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో ఇండోనేషియా ఉండటం వల్ల ఇక్కడ తరచూ భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు సంభవిస్తుంటాయి.

## కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై

## అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరమని పేర్కొన్నారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని.. దాన్ని సంక్షేమ, అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని వివరించారు. " ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని కాలం చెల్లిన పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టింది. సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థికంగా, పర్యావరణం పరంగా తీవ్రమైన నష్టం. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా భారంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి చేసిన విద్యుత్ కొనుగోళ్లలోనూ అవకతవకలు జరిగాయి.

# స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను... ఎవరినీ చేయనివ్వను



రూ.260 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ విస్తరణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ బృహత్తర కార్యాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజధాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ విస్తరణ పనులను రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. తొలి దశలో రూ.140 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, ఏడంతస్తుల మహారాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ వంటి నిర్మాణాలు చేపడతారు. ఇక రెండో దశలో రూ.120 కోట్లతో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, భారీ అన్నదాన సముదాయం, యాత్రికుల విశ్రాంతి భవనాలు, అర్చకులు-సిబ్బంది నివాస గృహాలు, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, కలియుగ దైవం వేంకటేశ్వరుని ఆశీస్సులతోనే రాజధానికి అమరావతి అని పేరు పెట్టామని గుర్తు చేశారు. "దేవతల రాజధాని అమరావతే మన రాజధానిగా ఉండాలని సంకల్పించాం. కృష్ణానది ఒడ్డున 25 ఎకరాల్లో 2019లోనే ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాం. కానీ గత ప్రభుత్వం విధ్వంసం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని త్యాగం చేస్తే, వారికి గత ఐదేళ్లు నరకం చూపించారు. ఆ వెంకన్ననే నమ్ముకున్న రైతులు 'న్యాయస్థానం టు దేవస్థానం' పేరుతో పాదయాత్ర చేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు. తాను శ్రీవారికి పరమ భక్తుడినని, తమ ఇంటి దైవం ఆయనేనని చంద్రబాబు తెలిపారు. "మా ఇంటి నుంచి చూస్తే శేషాచల పర్వతం కనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి స్వామిని చూస్తూ పెరిగాను. స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను, ఎవరినీ చేయనివ్వను. తప్పు చేస్తే ఆయనే ఈ జన్మలో శిక్షిస్తాడు. నాడు స్వామివారి సేవకు వెళ్తుంటే నక్సలైట్లు 23 క్లైమోర్ మైన్లు పేల్చినా, ఆ స్వామి దయ వల్లే ప్రాణాలతో బయటపడ్డాను" అని నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుడితే, తాను స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించానని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాన్ని చేపడతామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ముంబైలో రేమాండ్స్ సంస్థ రూ.100 కోట్లతో స్వామి ఆలయాన్ని నిర్మిస్తోందని ఉదహరించారు. భక్తులు కూడా ఆలయ నిర్మాణాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా, సంపదతో వర్ధిల్లాలని ఆ స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

# మీరా రైతుల పక్షాన మాట్లాడేది.. వైసీపీపై నాదెండ్ల సీరియస్

మొదటి పేజి తరువాయి



మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ఫైర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు. మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు. 75 కిలోల బస్తాకు 1792 రూపాయల మద్దతు ధర తాము ఇస్తామని ప్రకటిచాంరు. 30 వ తేదీ వరకు ఏపీలో వర్షాలు లేవని.. ఆ తర్వాత ఐదు జిల్లాల్లో వర్ష సూచనలు ఉన్నాయన్నారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఒకటో తేదీ నుంచి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దళారులు చేసే మోసాలు నమ్మవద్దని.. వారిని తరిమికొట్టాలని రైతులను కోరారు. 24 వేల ట్రక్స్.. ధాన్యం తరలింపుకు జీపీయస్‌తో సిద్ధంగా ఉన్నాయన్నారు. వర్షాల నుంచి కౌలు రైతులను ఆదుకునేందుకు టార్ఫాల్స్‌ను కూడా పూర్తిగా సిద్ధంగా ఉంచామని చెప్పారు. అబద్ధాలు నమ్మి.. తక్కువ రేటుకు ధాన్యం అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. సివిల్ సప్లయిస్ శాఖ రైతుల కోసం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. క్యాబినెట్ సమావేశం తర్వాత కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మరోసారి పర్యటించి రైతులకు భరోసా ఇస్తామని మంత్రి తెలిపారు. రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్ధపు కథనాలు పత్రికలలో రాస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రాప్ నమోదు మేరకు ఆ పొలంలో వచ్చే దిగుబడిని పూర్తిగా కొనేందుకు తాము రెడీ ఉన్నట్లు వెల్లడించారు. ఫైన్ క్వాలిటీ రైస్‌కు ప్రాధాన్యత ఇచ్చి.. మధ్యాహ్న భోజన పథకానికి వాడుతున్నామన్నారు. ఆ పంట ఎక్కడ ఉన్నా.. ప్రతి బస్తా కొనుగోలు చేయాలని అధికారులకు చెప్పామన్నారు. రాజకీయంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న వారికి రైతులే బుద్ధి చెప్పాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# ఇండియా కూటమిలో భారీ చీలిక? విపక్ష ఎమ్మెల్యేలపై నీతీశ్ కన్ను

మొదటి పేజి తరువాయి



రెడీ అని ఆయన స్పష్టం చేశారు. ఐపీ గుప్తా చేసిన సంచలన వ్యాఖ్యలు, ఈ వ్యవహారంపై రాజకీయ పరిశీలకుల విశ్లేషణతో కథనమిది.

### భర్తీ చేయని 9 మంత్రి పదవులు అందుకోసమేనా?

బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. వీటిలో 202 స్థానాలను అధికార ఎన్‌డీఏ కూటమి గెల్చుకుంది. 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. సీఎం నీతీశ్‌కు చెందిన జేడీయూ 85 సీట్లతో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎంను కలుపుకొని గరిష్ఠంగా 36 మంది మంత్రులు ఉండొచ్చు. కానీ ఇప్పటివరకు 26 మందినే మంత్రులుగా నియమించారు. సీఎంను కలుపుకుంటే ఈ సంఖ్య 27కు చేరింది. అంటే మరో 9 మందిని మంత్రులుగా చేయొచ్చు. ఖాళీగా ఉన్న ఈ మంత్రి పదవుల్లో 6 జేడీయూ కోటాకు చెందినవే కావడం గమనార్హం. సీఎం నీతీశ్ వ్యూహాత్మకంగానే ఈ మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.భవిష్యత్తులో విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకొని వారికి మంత్రి పదవులను కట్టబెట్టే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. గతంలోనూ సీఎం నీతీశ్ ఇలా చేశారని గుర్తు చేస్తున్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఎస్‌పీ ఏకైక ఎమ్మెల్యే జామా ఖాన్, ఎల్‌జేపీ ఏకైక ఎమ్మెల్యేలను జేడీయూలో నీతీశ్ చేర్చుకున్నారు. ఆనాడు జామా ఖాన్‌కు మంత్రి పదవి ఇచ్చారు. 2024లో రాష్ట్ర ప్రభుత్వం విశ్వాస పరీక్షలో నెగ్గాల్సిన అవసరం వచ్చినప్పుడు, ఆర్‌జేడీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను జేడీయూలో చేర్చుకున్న ట్రాక్ రికార్డు కూడా నీతీశ్‌కు ఉందని రాజకీయ పరిశీలకులు ప్రియరంజన్ భారతి చెప్పారు. ఒకవేళ ఈసారి విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకునే అవకాశం లభించకుంటే, అలాంటి వారు చీలికవర్గంగా ఏర్పడేలా నీతీశ్ ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

### జనవరి 14 తర్వాత జరగబోయేది అదేనా ?

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ(ఐఐపీ) విపక్ష మహా కూటమి వైపు నిలిచింది. ఆ పార్టీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే ఇంద్రజిత్ ప్రసాద్ గుప్తా. ఈయన్ని అందరూ ఐపీ గుప్తా అని పిలుస్తారు. ఐఐపీ పార్టీ వ్యవస్థాపకుడు ఆయనే. ఈ ఎన్నికల్లో మూడు స్థానాల్లో ఐఐపీ పార్టీ పోటీ చేసింది. సహర్సా స్థానం నుంచి ఐపీ గుప్తా గెలుపొందారు. విపక్ష మహా కూటమిలో ఎక్కువ సక్సెస్ రేటు కలిగిన పార్టీగా ఐఐపీ నిలిచింది. 2020లో బీఎస్‌పీ ఏకైక ఎమ్మెల్యేను, ఎల్‌జేపీ ఏకైక ఎమ్మెల్యేను జేడీయూలో చేర్చుకున్న చరిత్ర సీఎం నీతీశ్‌కు ఉంది. ఈసారి ఏకైక ఎమ్మెల్యే కలిగిన ఐఐపీపైనా నీతీశ్ కన్నేశారని పరిశీలకులు అంటున్నారు. జనవరి 14 తర్వాత మంత్రివర్గాన్ని విస్తరిస్తామని జేడీయూ శాసనసభా పక్ష సమావేశంలో నీతీశ్ ప్రకటించారు. అంటే అప్పటికల్లా మహా కూటమి నుంచి ఎన్‌డీఏ కూటమిలోకి ఔత్సాహిక ఎమ్మెల్యేల చేరిక ప్రక్రియను పూర్తి చేసే ఛాన్స్ ఉంది. ఐఐపీ పార్టీ అధినేత ఐపీ గుప్తా సీఎం నీతీశ్‌తో కలిసి నడిచేందుకు సిద్ధం అంటున్నారు. అయితే తమ డిమాండ్లను నెరవేర్చాలనే షరతు పెడుతున్నారు. ఈనేపథ్యంలో ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ మాట్లాడింది. రాజకీయ భవిష్యత్, ఈ ఎన్నికల ఫలితాలతో ముడిపడిన కీలక అంశాలపై ఆయన అభిప్రాయాలను తెలుసుకుంది.

ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ చిట్‌చాట్

మహా కూటమి భారీ ఓటమికి కారణం ఏమిటి?

ఐపీ గుప్తా : మహా కూటమి ఓటమికి అనేక కారణాలు ఉండొచ్చు. దీన్ని అందరూ క్షుణ్ణంగా సమీక్షించుకోవాలి.అందరితో మాట్లాడితేనే నిజమైన కారణం తెలుస్తుంది.

మహా కూటమిలోని పార్టీల మధ్య ఓట్ల బదిలీ జరగలేదని అనిపిస్తోందా ?

ఐపీ గుప్తా : నేను పాన్ (తంతి-తత్వ) సామాజిక వర్గీయుడిని. మా వర్గం ఈబీసీ జాబితాలో ఉంది. మా వర్గం ప్రజలు మహా కూటమికి, ఆర్‌జేడీకి ఓట్లు వేశారు. కానీ కొన్ని మిత్రపక్షాల ఓట్లు, కూటమిలోని ఇతర పార్టీలకు కచ్చితంగా బదిలీ కాలేదు. నేను ఈవిషయంలో ఎవరి పేరునూ చెప్పలేను.

ముఖేశ్ సాహ్నీ గురించేనా మీరు చెబుతున్నది ?

ఐపీ గుప్తా : నేను ఎవరి పేరునూ ఎత్తదల్చుకోలేదు. కానీ కూటమిలోని పార్టీల మధ్య ఓట్ల బదిలీ సరిగ్గా జరగలేదని స్పష్టంగా తెలుస్తోంది.

మహా కూటమిలోని అంతర్గత కలహాలు ప్రజల్లోకి తప్పుడు సందేశాన్ని పంపాయా?

ఐపీ గుప్తా : ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్), ఓట్ల చోరీపై మహా కూటమి పెద్ద ఉద్యమం చేసింది. కానీ ఎన్నికలపై దాని ప్రభావం ఏమీ కనిపించలేదు. ఈ విషయాలను ప్రజల దాకా చేరవేయలేకపోయాం.

ఓట్ల చోరీ జరిగిందని మీరు కూడా అనుకుంటున్నారా?

ఐపీ గుప్తా : నేనొక ఇంజినీర్‌ను. రుజువు ఉంటే తప్ప దేని గురించీ మాట్లాడను. అయితే, చాలా మంది అభ్యర్థులు ఓట్లు పొందిన విధానం అనుమానాస్పదంగా కనిపిస్తోంది.

తేజస్వీ యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించడంలో బాగా ఆలస్యం జరిగిందా ?

ఐపీ గుప్తా : బాగా లేటుగా తేజస్విని సీఎం అభ్యర్థిగా ప్రకటించారు. ఈ ఆలస్యం ప్రజల్లోకి ప్రతికూల సందేశాన్ని పంపింది.

ఈ ఎన్నికల ఫలితాన్ని బాగా ప్రభావితం చేసిన అంశమేది ?

ఐపీ గుప్తా : మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10,000 చొప్పున జమ చేయడం అనేది ఈ ఎన్నికల ఫలితంపై పెద్ద ప్రభావాన్ని చూపించింది. ఇదే అంశం ఎన్‌డీఏకు కలిసొచ్చింది. మహా కూటమికి 160 సీట్లు వస్తాయని అనుకున్నాం. కానీ అలా జరగలేదు.

మీ భవిష్యత్ వ్యూహం ఏమిటి ? నీతీశ్ నుంచి ఆఫర్ వస్తే ఏం చేస్తారు ?

ఐపీ గుప్తా : మేం మా సామాజిక వర్గం కోసం పోరాడుతూనే ఉంటాం. వారికి రిజర్వేషన్ లభించే దాకా నా ఉద్యమం కొనసాగుతుంది. మా వర్గం ప్రజలకు రిజర్వేషన్లను పొందేందుకే ఐఐపీ పార్టీని ఏర్పాటు చేశాం. మాకు పదవులు ముఖ్యం కానే కాదు. పాన్ వర్గం ప్రజలకు రిజర్వేషన్ల అంశంపై మా డిమాండ్లకు అంగీకరించేందుకు సిద్ధమైతే సీఎం నీతీశ్‌తోనూ కలిసి నడుస్తాం.

జేడీయూను అతిపెద్ద పార్టీగా చేసేందుకు స్కెచ్

"బిహార్‌లో అతిపెద్ద రాజకీయ పార్టీగా జేడీయూ అవతరించలేదనే ఆవేదన సీఎం నీతీశ్‌కు ఉంది. ఈ లోటును పూడ్చుకునే క్రమంలో రాబోయే రోజుల్లో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకునే ఛాన్స్ ఉంది. జనవరి 14 తర్వాత మంత్రివర్గ విస్తరణ వేళ ఇలాంటి పరిణామాలు జరగొచ్చు. అధికార పార్టీలో ఉండాలని కోరుకునే విపక్ష ఎమ్మెల్యేలు చాలామందే ఉన్నారు. అలాంటి వారిపై నీతీశ్ ఫోకస్ చేసే ఛాన్స్ ఉంది" అని రాజకీయ పరిశీలకులు సునీల్ పాండే తెలిపారు.

నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలు ఎన్‌డీఏలోకి!

"విపక్ష మహా కూటమిలోని ఎమ్మెల్యేలు తమ రాజకీయ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ప్రజలు అభివృద్ధి కోసం ఓట్లు వేశారు. నియోజకవర్గాలను అభివృద్ధి చేయకపోతే, ప్రజలు ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తారు. అధికార పార్టీలతో ఉంటేనే నియోజకవర్గాలను అభివృద్ధి చేయొచ్చు. ఇందుకోసం విపక్ష ఎమ్మెల్యేలు ఎన్‌డీఏ కూటమి వైపు రావొచ్చు" అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రేమ్ రంజన్ పటేల్ తెలిపారు.

# కోర్టుల వద్ద మంత్రదండం లేదు, సమస్యల మూలాలను గుర్తించాలి- దిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి



ప్రతి ఒక్కరిని వేధిస్తున్న అంశమని ధర్మాసనం పేర్కొంది. దిల్లీలో కాలుష్య దుస్థితి నేపథ్యంలో ఈ అంశంపై తక్షణమే విచారణ జరపాలని సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించడానికి తమ వద్ద 'మంత్రదండం' లేదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. దిల్లీలో వాయు కాలుష్యం పెరగడానికి గల మూలాలను మొదటగా గుర్తించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఆ తర్వాతే పరిష్కారాలను కనుగొనగలమని అభిప్రాయపడ్డారు. " కాలుష్యం అంశాన్ని విచారణకు స్వీకరిస్తాం. అయితే, దీనికి త్వరగా పరిష్కారాలు కనుగొనడానికి మా వద్ద మంత్రదండం లేదు. సమస్యలను గుర్తించి వాటికి అవసరమైన పరిష్కాలను కనుక్కోవాలి. ఈ సమస్యకు గల అన్ని కారణాలను గుర్తించాలి. కాలుష్యం సమస్యకు ఒక కారణం ఉండదు. బహుశా ప్రజలు ఒకే కారణం ఉండవచ్చని భావించవచ్చు. కానీ, కాలుష్యానికి అనేక కారణాలు దోహదం చేస్తాయి. ప్రతి కారణానికి పరిష్కారాలను శాస్త్రవేత్తలు మాత్రమే కనుక్కోగలరు. ప్రభుత్వం ఏదైనా పరిష్కారంతో ముందుకు వచ్చి ఉంటుందని మేము ఆశిస్తున్నాం. కాలుష్యంపై మేము సైతం నిరంతరం పర్యవేక్షణ చేపడుతాం. సోమవారం ఈ అంశంపై విచారణ చేపడుతాం"

**- భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్**

### పంట వ్యర్థాలను తగలబెట్టడం అరికట్టాలి!

అంతకుముందు జస్టిస్ బీఆర్? గవాయ్ సీజేఐగా ఉన్నప్పుడు ఆయనతో కూడిన ధర్మాసనం వాయు కాలుష్య సమస్యపై విచారణ చేపట్టింది. రాజధాని పరిసర ప్రాంతాలను ఉద్దేశించి ప్రస్తావించింది. పంజాబ్?, హరియాణా, రాజస్థాన్ ప్రభుత్వాలు కాలుష్యాన్ని తగ్గించడానికి నివారణ చర్యలు చేపట్టాలని, క్రమం తప్పకుండా సమీక్ష?లు నిర్వహించాలని ఆదేశించింది. ఈ విషయాలను కోర్టులు కూడా తప్పకుండా పర్యవేక్షించాలని పేర్కొంది. కాలుష్యాన్ని అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు సూచించింది. శీతాకాలంలో ఉత్తరాది రాష్ట్రాల్లో గాలి నాణ్యతను మరింత దిగజార్చే కారకాల్లో ఒకటైన పంట వ్యర్థాలు తగలబెట్టడం అరికట్టాలని తెలిపింది. అయితే ఈ విషయంపై పంజాబ్?, హరియాణాల నుంచి నివేదికలను కూడా అప్పట్లో న్యాయస్థానం కోరింది. మరోవైపు వాయు కాలుష్య సమస్యపై శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధమైన, పౌర ఆధారిత హరిత వ్యూహాన్ని రూపొందించాలని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ దిల్లీ-ఎన్‌సీఆర్‌లోని రాష్ట్రాలను ఆదేశించారు. దిల్లీ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. పచ్చదనం పెంపు విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అటవీ భూమి, రక్షిత ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాలు, చిత్తడి నేలలు, క్షీణించిన అడవులు, నర్సరీల వంటి వాటిని పరిగణించాలని ఆదేశించారు.

# గుంతల రోడ్డు సరిదిద్దిన అధికారులు

### తారు రోడ్డు నిర్మాణంతో ప్రయాణికులలో ఆనందం



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** గుంతలతో దారుణ స్థితిలో ఉన్న రోడ్డు సమస్యకు అధికారులు వెంటనే స్పందించారు. అక్షర విజేత ద్వారా ఈ సమస్య వెలుగులోకి వచ్చిన వెంటనే బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా, అధికారులతో కలిసి రోడ్డు పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అత్యవసరంగా మరమ్మత్తు పనులు చేపట్టి రోడ్డు గుంతలను పూడ్చి తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. దీంతో ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా మారడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడం పట్ల వారు అధికారులు చేసిన ప్రయత్నాన్ని అభినందిస్తున్నారు.

# బోడుప్పల్‌లో ఘనంగా సేడా డెంటల్ కేర్ ప్రారంభం

### ముఖ్యఅతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్..





**అక్షర విజేత, మేడ్చల్ బోడుప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, బాబాయి హోటల్ సమీపంలో ఏర్పాటు చేసిన సేడా డెంటల్ కేర్ కొత్త దంత చికిత్స కేంద్రం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ %-%మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో నాణ్యమైన దంత చికిత్స అందుబాటులో ఉండటం ఎంతో అవసరం అని, ఇలాంటి ఆధునిక సదుపాయాలతో కూడిన క్లినిక్ బోడుప్పల్ ప్రజలకు ఎంతో ఉపయుక్తం అవుతుందని అభిప్రాయపడ్డారు. యువ వైద్యులు సమాజ సేవలో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్ , సీనియర్ నాయకులు రాపోలు రాములు , మాజీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మైగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల గ్రామంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్..





**అక్షర విజేత, మేడ్చల్ దమ్మైగూడ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గంలోని దమ్మైగూడ మున్సిపాలిటీ చీర్యాల గ్రామంలో పోచమ్మ, రేణుక, ఎల్లమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూరి వజ్రేష్ యాదవ్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజృంభించిన ఈ వేడుకలో వజ్రేష్ యాదవ్ దేవతలకు అభిషేకం, ఆర్చనలు చేసి గ్రామ ప్రజల సమృద్ధి%-%సుఖశాంతులు కోరుకున్నారు. గ్రామంలో జరిగే ధార్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, శాంతి, సాంప్రదాయాలకు ప్రాధాన్యతను పెంచుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువకులు మరియు భక్తులు భారీగా పాల్గొని దేవతల దర్శనం పొందారు.

# చిర్యాల గ్రామంలోఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన డీఎంసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్





**అక్షర విజేత, మేడ్చల్ దమ్మైగూడ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గంలోని దమ్మైగూడమున్సిపాలిటీ%-%చీర్యాల గ్రామంలో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ పూజా కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వజ్రేష్ యాదవ్ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ?5 లక్షల ఆర్థిక సహాయంతో తమకు సొంతిల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ కి జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం









**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ ఆష్మిన్ బాషాలతో కలసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ ను పరిశీలించారు. జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ టివి లో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ నుపర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మనోహర రాజు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,డీపీఆర్ ఓ చెన్నమ్మ,, ఉద్యాన వన శాఖ అధికారి సత్తర్, ఇ డి ఎస్సి కార్పొరేషన్ బాబు మోసెస్ , జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీఇ పోల్ మొబైల్ యాప్ ద్వారా కావలసిన సమాచారాన్ని పొందవచ్చు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** టిఇ పోల్ మొబైల్ యాప్ ద్వారా కావలసిన సమాచారాన్ని పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా ఓటర్ యొక్క ఓటర్ స్లిప్ ను పొందవచ్చునని ఆయన తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వివరాలను కూడా యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని అదేవిధంగా ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదును కూడా యాప్ ద్వారా తెలియచేయవచ్చునని కలెక్టర్ తెలిపారు

# డి టెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలి

### పి డి ఎస్ యు కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం





**అక్షర విజేత: హన్మకొండ :** గురువారం రోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వద్ద ఫార్మసీ విద్యార్థుల డిటెక్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హనంకొండ అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. కాకతీయ యూనివర్సిటీలో ఫార్మసీ చదువుతున్న విద్యార్థులు డి టెన్షన్ విధానాని తక్షణమే ఎత్తివేయాలని కోరుకున్నారు. కాకతీయ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు ఒక్క సబ్జెక్ట్ ఫెయిల్ అయినా డీటెయిల్ అవడం వల్ల అనేక మంది ఫార్మసీ విద్యార్థులు పై తరగతులు వెళ్లలేక చదును మధ్యలోనే వదిలేసిన పరిస్థితులు వస్తున్నాయని వారు విచారం తెలిపారు. తక్షణమే డి టెన్షన్ విధానాన్ని రద్దుచేసి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని వారు కోరుకున్నారు. పేద బడుగు బలహీన విద్యార్థుల పైన ఇప్పుడున్న డి టెన్షన్ పాలసీ తీవ్ర ప్రభావం చూపుతోందని డి టెన్షన్ విధానాన్ని సమీక్షించి విద్యార్థుల అనుకూలమైన విధానాన్ని కల్పించాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీక్షిత్ అరుణ్ ముష్రాఫ్ అలీ ఖాన్ ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివస్ పై సమీక్ష



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమాన్ని తలపెట్టినట్టు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తలపెట్టాలని నిర్ణయించినట్లు తలసాని పిలుపునిచ్చారు. దీక్ష దివస్ కార్యక్రమం సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని నేతృత్వంలో తెలంగాణ భవన్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేయగా, మాజీ బోర్డు సభ్యులు,బోర్డు మాజీ వైస్ చెక్కుల మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# తప్పిపోయిన జంగ రాములు



### ఆచూకీ తెలిసినవారు తెలుపగలరు

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని 5వ వార్డు కొత్రేపల్లి గ్రామానికి చెందిన జంగ రాములు నవంబర్ 24న ఇంటి నుండి తప్పిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. జంగ రాములు ఇంటి నుండి వెళ్లే సమయంలో ఆయనకు తెల్ల పంచ, తెల్ల చొక్కా, బూడిది కలర్ స్వెటర్, పచ్చ కలర్ రుమాలి ఉందని అన్నారు. ఆచూకీ తెలిసినవారు 9550219015 నంబర్ కు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన







# ఎన్నికల పరిశీలకులు- జిల్లా కలెక్టర్

**అక్షరవిజేత,పాపన్నపేట :** సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు భారతి లక్పత్ నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య గారితో కలిసి గురువారం పాపన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల నిబంధన మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లాలో పకడ్బందీగా, పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# శ్రీగణేష్ ఫౌండేషన్






## చేత ఉచిత కంటి అద్దాల

# కాప్రా లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు లో పాల్గొన్న డిసి జగన్







### కార్యక్రమంలో పాఠశాల, కళాశాలల విద్యార్థులు పారిశుధ్య కార్మికులు అధికారులు పాల్గొన్నారు..

**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాపుర మండలం లో జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ గారి ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుసూదన్ రావు , మరియు సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ఎస్ ఎఫ్ ఏలు జవాన్లు ఈరోజు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల్లో భాగంగా కాప్రా సర్కిల్ పారిశుధ్య విభాగం అధికారులు మరియు సిబ్బంది స్కూల్ మరియు కాలేజీ విద్యార్థుల చే ప్ల కార్డులు మరియు జెండాలతో కుషాయిగూడ సరస్వతి శిశు మందిర్ విద్యార్థిని విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. ఒమేగా మహిళ కళాశాల విద్యార్థినిలకు మరియు కుషాయిగూడ మార్కెట్ ప్రాంతంలోని పలు రకాల పువ్వులు అమ్మే వ్యాపారులకు పండ్ల వ్యాపారులకు రోడ్డు ప్రక్కన అమ్ముకునే చిరు వ్యాపారస్తులకు చెత్తను బయట పడవేయకూడదని చెత్తను మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను కవర్లను కాల్చకూడదని అందువల్ల శ్వాస కోశ వ్యాధులే కాకుండా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని చెత్తను బయట పడవేయడం వలన దుర్గంధం తోపాటు పలు రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని చెత్తను ప్లాస్టిక్ కవర్లను నాలాల్లో మోరీల్లో పడవేయడం వలన నీటి ప్రవాహం ఆగి దోమలు అభివృద్ధి చెంది ప్రాణాంతకమైన మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ లాంటి ప్రాణాంతకమైన అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని తెలియజేశారు నిబంధనలకు విరుద్ధంగా చెత్తను బయట పడేసిన వారికి 120 మైక్రాల లోపు ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించే వ్యాపారస్తులకు పెనాల్టీలు విధించబడునని తెలియజేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ల వాడకాన్ని అనగా ప్లాస్టిక్ గ్లాసులు స్పూన్లు, టీ కప్పులు,స్ట్రాలు ఇలాంటివి. ప్లాస్టిక్ కవర్ల బ్యాగుల లాంటివి వాడకుండా జ్యూట్ బ్యాగులు పేపర్ బ్యాగులు స్టీల్ బాక్స్ లాంటివి, పింగాణి మరియుస్టీలు పాత్రలు ప్రత్యామ్నాయంగా వాడాలని తద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి వాతావరణ కాలుష్యము జలవనుల కాలుష్యాన్ని తగ్గించి జలచరాల మూగజీవుల ప్రాణాలను రక్షించి పర్యావరణాన్ని కాపాడవలసిందిగా తెలియజేశారు తద్వారా చెత్తాచెదారం ఎక్కువ జమ కాకుండా చెత్త నిర్వహణకు జిహెచ్ఎంసి వారికి ఆర్థిక భారం పడకుండా వాతావరణాన్ని అందరూ బాధ్యతగా కాపాడవలసిందిగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సానిటరీ జవాన్ రాజన్ ఎస్ ఎఫ్ ఏ లక్ష్మి, శిరీష, రాజ్ కుమార్, వరలక్ష్మి, అంజలి, పాల్గొన్నారు

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి






**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 3 లో ఉన్న డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎన్నికల సజావు నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలని, ఎతికల్ ఓటింగ్, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సంబంధించి సరైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు అవసరమైన సరైన సమాచారం సకాలంలో అందించడం జరుగుతుందని, ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఊహాగానాలకు చెందిన వార్తలను వెరిఫై చేసుకోకుండా రాయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా మీడియా సెంటర్ లోని ఎంసిఎంసీ కమిటీని సంప్రదించి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, డిపిఓ ఆశాలత, అదనపు పిఆర్వో ఎండి. అయూబ్ ఖాన్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ ప్రవళిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది చింతల శ్రీనివాస్ రావు, చావా నారాయణ, తాజుద్దీన్, మంగ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ పాయింట్ వద్ద పైప్‌లైన్ పగులు








### ఎరులై పారుతున్న నీళ్లు, రాకపోకలకు ఇబ్బందులు

**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గం ఆరో వార్డు సెంటర్ పాయింట్ వద్ద తాగునీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో భారీగా నీరు వృథా అవుతోంది. పైపు నుండి ఎరులై పారుతున్న నీరు రోడ్డుమీద నిల్వ ఉండడంతో ఇప్పటికే గుంతలతో నానా ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు మరింత అంతరాయం ఏర్పడింది. స్థానిక ప్రజలు సమస్య తీవ్రతను వివరించుతూ, ఇదే ప్రాంతంలో నివసిస్తున్న బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ ఈ అంశంపై ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాటర్ వర్క్స్ అధికారి రాజ్‌కుమార్ దృష్టికి సమస్య తీసుకెళ్లించారా అన్నది స్పష్టంగా తెలియలేదు. గతంలో బాపూజీనగర్ సిగ్నల్ వద్ద పైప్‌లైన్ పగిలిన ఘటనను ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు వెంటనే స్పందించి పరిష్కరించడంతో ట్రాఫిక్ సమస్య తగ్గిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సెంటర్ పాయింట్ వద్ద ఏర్పడిన ఈ పైప్‌లైన్ లీకేజీకి ఎవరు స్పందించి పరిష్కారం చూపిస్తారో వాహనదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు.



# పాపన్నపేట మండలంలో సర్పంచ్ పదవులకు మొదటి రోజు 13 నామినేషన్లు దాఖలు

### ఎంపీడీఓ విష్ణువర్ధన్







**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలో మొదటి రోజు నేడు 13నామినేషన్లు దాఖలు అయ్యాయని పాపన్నపేట ఎంపిడిఓ విష్ణువర్ధన్ తెలిపారు. నామినేషన్లు సమర్పించిన వారి వివరాలు కొత్తపల్లి సర్పంచ్ పదవికి బైండ్ల అంజలి, బైండ్ల శ్రావణి, పొడిచన్ పల్లి సర్పంచ్ పదవికి అరక వినయ్ కుమార్,ఎర్ర వెంకయ్య రామతీర్థం సర్పంచ్ పదవికి కయ్యం సాయిరెడ్డి, చీకోడ్ సర్పంచ్ పదవికి సుధీర్ చంద్ర దేశపాండే, లింగాయిపల్లి సర్పంచ్ పదవికి నాయికోటి రాములు, డాక్య తండా సర్పంచ్ పదవికి మౌనిక హీరాలాల్, యూసుఫ్ పేట సర్పంచ్ పదవికి అనిత నరేందర్ రెడ్డి, మల్లంపేట్ సర్పంచ్ పదవికి శ్రీరామ్ రేణుక, నర్సింగ్ రావు పల్లి తాండా సర్పంచ్ పదవికి లంబాడి రమేష్, గాంధారి పల్లి సర్పంచ్ పదవికి పాశం సిద్దిరాంరెడ్డి,ఆరెపల్లి సర్పంచ్ పదవికి మెగజోళ్ల రజిత ల నామినేషన్ లు స్వీకరించినట్లు వివరించారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో వికారాబాద్ జిల్లా కేంద్రం

### వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని పట్టించుకోని స్పీకర్, ముఖ్యమంత్రి

### స్పీకర్, సీఎం ఉన్న అభివృద్ధికి నోచుకోని జిల్లా కేంద్రం

### ప్రభుత్వంపై ఆవేదనను వ్యక్తం చేస్తున్న వికారాబాద్ ప్రాంత ప్రజలు

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని వికారాబాద్ ప్రాంత ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రానికి రావలసిన ముఖ్యమైన విద్యా సంస్థలు అభివృద్ధి కార్యక్రమాలు కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం దారుణమని వికారాబాద్ ప్రాంత ప్రజలు అంటున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు కావలసిన నవోదయ విద్యాలయం, సైనిక్ స్కూల్ లాంటి విద్యాసంస్థలు కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణ సమీపంలో ఏర్పాటు కావడం ఏంటని ఈ ప్రాంత ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వెనకబడిన జిల్లాగా గుర్తింపు ఉన్న వికారాబాద్ జిల్లా కేంద్రం మరింత వెనక్కి నెట్టి వేయడం జరుగుతుందని అంటున్నారు. నర్సింగ్ కాలేజ్, స్కిల్ డెవలప్మెంట్ కాలేజ్, జేఎన్టీయూ కళాశాల వంటి కళాశాలలు వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని విడిచి కోడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణ సమీపంలో ఏర్పాటు చేయడం ఏంటని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రానికి రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక. వికారాబాద్ ప్రాంత ప్రజలు కొట్లాడి సాధించుకున్న వికారాబాద్ జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడంతో ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రానికి చుట్టూ రైల్వే లైన్ ఉండటం వలన అభివృద్ధి జరగడం లేదు. వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఈ ప్రాంత నాయకుల పై ఉంది.వికారాబాద్ అభివృద్ధి కోసం ఈ ప్రాంత ప్రజలు మరో ఉద్యమం చేయాల్సిన అవసరం ప్రస్తుతం ఉందని మేధావుల ఆలోచన. ఇప్పటికైనా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవ తీసుకొని వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే ప్రయత్నం చేయాలని




వికారాబాద్ ప్రాంత ప్రజలు అనుకుంటున్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాబాట

### శ్రీ నల్లపోచమ్మ కాలనీ- శివ సంతోషి కాలనీ లో రెండు 100 కేవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తాం

### విద్యుత్ ఎస్ ఈ నారాయణ నాయక్



**అక్షరవిజేత, పాపన్నపేట :** విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని 13వ వార్డు ద్వారక కాలనీ, శ్రీ నల్లపోచమ్మ కాలనీ, శివ సంతోషి కాలనీల పలు వీధులలో విద్యుత్ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తో కలిసి సూపరింటెండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా పలు కాలనీలో పర్యటించారు. కాలనీవాసులను విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. శ్రీ నల్ల పోచమ్మ కాలనీ, శివ సంతోషి కాలనీ లలో లో-ఓల్టేజీ తదితర విద్యుత్ సమస్యలు ఉన్నాయని రెండు 100 కెవి విద్యుత్ ట్రాన్స్ ఫారర్లను మంజూరు చేసి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కాలనీ ప్రతినిధులు ఎస్ఈ కి విజ్ఞప్తి చేశారు.తక్షణమే ఎస్ఈ స్పందించి ఎస్టిమేట్స్ వేసి అందజేయాలని ఏడీఈ కి సూచించారు. శ్రీనల్లపోచమ్మ కాలనీ,శివసంతోషి కాలనీలలో రెండు 100 కెవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మన్లను ఏర్పాటు చేస్తామని ఎస్ ఈ వెల్లడించారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటుకు స్థలాలను సైతం ఎస్ఈ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు వి ప్రభు రెడ్డి, సునీల్ రావు, కె సంగమేశ్వర్, ఎం రాములు, విద్యుత్ ఏడిఈ మోహన్ బాబు, ఏఈ జావేద్, లైన్ ఇన్స్పెక్టర్ కమ్మరి శ్రీనివాస్, తదితర విద్యుత్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు







### అన్ని దారులు వివిఎన్ఆర్ వైపే..

### బి ఎల్ ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ప్రజానీకం..

**అక్షర విజేత, మేడ్చల్ మల్లాపూర్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలు మల్లాపూర్ లోని వివిఎన్ఆర్ గార్డెన్ హాల్ 1 లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు కాలనీ అసోసియేషన్ సభ్యులు వివిధ పార్టీల నేతల మధ్య ఘనంగా నిర్వహించారు.రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు మహిళ సోదరీమణులు , యువత , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్వెటర్స్ పంపిణీ

జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి





**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులందరికీ చలికి రక్షణగా ఉండేందుకు స్వెటర్లు, మంకీ క్యాప్ లు పంపిణీ చేసినట్లు జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి తెలిపారు.

# దీపక్ జాన్‌కు కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కు కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాలుగో వార్డ్ అధ్యక్షుడు దుడ్డు సత్యనారాయణ దీపక్ జాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.అందరి సహకారంతో పార్టీ ని క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లి బలోపేతం చేసేలా కార్యాచరణ చేపట్టి ముందుకు సాగుతాని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేఖ పాల్, నల్లోళ్ల వాసుదేవ్, శివానంద్, యాప్రాల కార్తీక్, దుడ్డు యాదగిరి, వల్లూరు బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకల్లో పాల్గొన్న మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాసులు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సుబ్రహ్మణ్య స్వామి షష్ఠికి కన్నుల పండగలా సాగిందని బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాసులు తెలిపారు. మారేడ్‌పల్లి 150 డివిజన్‌లోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిరహైంచారు. పూజలు అనంతరం ఆలయ పూజారులు ఆయన కు ఆశీర్వాదం అందజేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూసుఫ్ పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేటలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా సవ్యంగా ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. గురువారం పాపన్నపేట మండలం లోని యూసఫ్ పేట్ గ్రామం లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 63,352 మంది రైతుల నుండి 2,42,104.040 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 401.69 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. గత సంవత్సరం ఈరోజు నాటికి సన్న ధాన్యానికి ఎలాంటి బోనస్ చెల్లింపు మొదలు కాలేనప్పటికి ఈ సీజన్లో సన్నధాన్యం 5008 రైతులకు 11.56 కోట్ల రూపాయలు బోనస్ చెల్లింపు పూర్తి చేశామని తెలియజేశారు. అదనపు కలెక్టర్ వెంట అధికారులు సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై చర్యలు తీసుకోవాలి

సావనపల్లి రాకేష్



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో గురువారం సామాజిక ఉద్యమ కారుడు, ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు,తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముధుని ఎన్నికల కోడ్ ఉంటుందని ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోకుండా అధికార కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజా స్వామ్య బద్దంగా జరుగవలసిన ఎన్నికలను ఏక గ్రీవంగా ఎన్నుకోండి 20 లక్షలు ఇస్తామని చెప్పడం, పత్రిక ప్రకటనలు, వాట్సాప్ గ్రూపులో ప్రచారం చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంగించడమే అన్నారు,ప్రజలు చైతన్య వంతులై అధికార రాజ్యాంగ ఫలాలు సామాన్య ప్రజలకు అందేలా ఆలోచన చేయాలనీ కోరారు.

# జార్జిరెడ్డి పిడిఎస్ యు ఖమ్మం జిల్లా నూతన జిల్లా కమిటీ ఎన్నిక



జార్జి రెడ్డి పిడిఎసు యు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నాగేశ్వరరావు ఎన్,సుమంత్.





**అక్షర విజేత ఖమ్మం:-** జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం యూనివర్సిటీ పీజీ సబ్ క్యాంపస్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) లో జార్జిరెడ్డి పి డి ఎస్ యు ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన జిల్లా సదస్సు లో ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ నూతన జిల్లా అధ్యక్షులు గా సురేష్ (ఏంఎస్) ఉపాధ్యక్షులుగా మహంకాళి రాణి, ప్రధాన కార్యదర్శి గా బి, రాము సహాయ కార్యదర్శి గా పైండ్ల శ్యామల, కోశాధికారి గా బి, జంపన్న జిల్లా కమిటీ సభ్యులు గా రాహుల్ (బీపీడ్) ఖమ్మం,కృష్ణవేణి (ఉమెన్స్ కాలేజ్) సాయి, రోహిత్,(బోనకల్) చరణ్ అమూల్య, శిరీష (ఖమ్మం) వేల్పాద్రి (పాలేరు)పాటు సత్తుపల్లి వైరా నియోజకవర్గాలకు 3 గురు కో ఆప్షన్ తో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీ తో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి రత్నాలు జార్జ్ రెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లాంటి విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యా రంగ బలోపేతం కోసం విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు . జార్జిరెడ్డి పిడిఎసు యు ఖమ్మం జిల్లా నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేష్ (ఏం ఎస్) బి, రాము లు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో,నగరం లో వసతి గృహాలలో మౌళిక వసతులు లేమితో విద్యార్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో అరకోర వసతులతో వందలాది మంది విద్యార్దులు,విద్యార్థినీయులు ఇబ్బందులు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తంచేశారు.విద్యార్థినీలు ఎదుర్కొనే సమస్యలతోపాటు నగరంలో,జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతామని వారు తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ సాధన కోసం ఉద్యమించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్, డైట్ బిల్లుల కోసం, అరకొర వసతులతో నడుస్తున్న మెడికల్ కాలేజ్, జేఎన్టీయూ ఖమ్మం ఇంజనీరింగ్ కాలేజ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, కాకతీయ యూనివర్సిటీ సబ్ క్యాంపస్ హాస్టల్ భవనం నిర్మాణం చేయాలని, ప్రభుత్వం ఇంటర్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, తీర్మానం చేయడం జరిగింది

# శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కు శంకుస్థాపన







**అక్షర విజేత ఖమ్మం:-** నగరంలోని సీసీఎస్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ఠకు శంకుస్థాపనలో పాల్గొన్న మేయర్ పునుకొల్లు నీరజ, స్వామి వారి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయంగా 20 వేలు అందించిన మేయర్. ఉదయం నుండి అర్చకుల మంత్రోచ్చరణ మధ్య కొనసాగుతున్న పునః ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమం భక్తాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కు శంకుస్థాపన చేసిన ఆలయ కమిటీ చైర్మన్ కోన చంద్రశేఖర్. ఖమ్మం నగరంలోని సిసిఎస్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న భక్తాంజనేయ స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి పరిచేందుకు పూనుకున్న అర్చకులు హరీష్ నేడు ఆలయ పునః ప్రతిష్ఠకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరయ్యారు. ఆలయ అభివృద్ధికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. భక్తులు ఆలయ అభివృద్ధికి ముందుకు రావాలని తమకు తోచినంత ఆర్థిక సాయం చేయాలని కోరారు. భక్తాంజనేయ స్వామి దేవాలయం పురాతన దేవాలయం అని ఇటువంటి దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురోహితులు యుగేందర్, ఆలయ కమిటీ చైర్మన్ కోన చంద్రశేఖర్, వడ్డబోయిన శంకర్, వడ్డబోయిన నరసింహారావు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో సగం ఆడపడుచులకే,కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** బడుగు, బలహీన వర్గాలకు అగ్రతాంబులం అన్ని కులాలకు దామాషా ప్రకారం సీట్లు,సర్పంచ్ ఎన్నికలపై కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,మహేశ్వరం, కందుకూరు మండలాల్లో 3వ విడతలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక స్థానాలు కేటాయిస్తామని మరోసారి స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. అభ్యర్థుల విజయం కోసం బడంగ్ పేట, మీర్పేట్, జల్ పల్లి, తుక్కుగూడ, ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్ల నుంచి గ్రామగ్రామానికి కో ఆర్డినేటర్స్, ఇన్చార్జులు, సమన్వయకర్తలను, సీనియర్ లీడర్లను నియమించినట్లు కె.ఎల్.ఆర్ తెలిపారు.బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, మహిళలకు ఈ ఎన్నికల్లో పార్టీ పరంగా ఎక్కువ రాజకీయ అవకాశాలు కల్పించామని కిచ్చెన్న చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలే విజయానికి నాంది: మహేశ్వరం మండలంలో 11 వేల 76 ఇళ్లు, కందుకూర్ మండలంలో 9 వేల 690 ఇళ్లకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ ను వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో రోజూ వారీగా 37వేల మంది మహిళలు వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారని చెప్పారు.వీటితోపాటు ఉచితంగా రేషన్ కార్డులు, సన్నబియ్యం, రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలెండర్, రైతు రుణాల మాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, వేలాది ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, యువవికాసం, చేయూత పథకాలతోపాటు సీఎంర్ఫ్ ద్వారా వేలాది రోగుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఆసరాగా నిలుస్తున్నారని కె ఎల్ ఆర్ , గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలకే ఏటా రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఆడపడుచులు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకునేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు కేఎల్ఆర్ ,సూచించారు.

# అనంతారం జెడ్ పి హెచ్ఎస్ విద్యార్థుల ఒలింపియాడ్ పోటీల్లో ప్రథమ స్థానం



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో ఎల్టా,భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయిలో నిర్వహించిన "ఒలింపియాడ్ ఎడ్ క్వెస్ట్ టాక్" పోటీల్లో అనంతారం జెడ్.పి.హెచ్ఎస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.సీనియర్ విభాగంలో 10వ తరగతి విద్యార్థిని జే.వర్షిత ప్రథమ స్థానాన్ని సాధించగా,జూనియర్ విభాగంలో 6వ తరగతి విద్యార్థి కే.సాయిరోహిత్ కూడా ప్రథమ స్థానంలో నిలిచారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు ఇలాంటి ప్రతిభ చూపించడం పాఠశాల గర్వకారణమని,విజేతలను అభినందించారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ సర్టిఫికెట్లు అందజేసి,విజేతలకు మరిన్ని స్థాయిలలో విజయం సాధించాలంటే చదువుపై దృష్టి సారించమని సూచించారు.గురువుల బోధన బాగుంటేనే విద్యార్థులు పై స్థాయికి చేరతారు అని ఆయన అన్నారు.ఈ సందర్భంలో గైడ్ టీచర్ బి.కవితను ప్రత్యేకంగా గుర్తించి,ఇంగ్లీష్ విభాగంలో ఆమె మార్గదర్శకత్వం ద్వారా విద్యార్థుల విజయానికి ప్రధాన పాత్ర వహించిందని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల రచయిత్రి కొల్లి చంద్రిక కు అంతర్జాతీయ గుర్తింపు



**అక్షర విజేత ఖమ్మం:-** ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక నవంబర్ 30న ఆన్లైన్లో 13 గంటల పాటు అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం- బాలసాహిత్య భేరి-2025 ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొనుటకు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ ఎస్ సి కాలనీ పదవ తరగతి విద్యార్థిని,బాల రచయిత్రి కొల్లి చంద్రిక ఎంపికయ్యారు. కథ,కవిత్వం, గేయం, పద్యం విభాగాల్లో ప్రపంచవ్యాప్తంగా 101 మంది బాల, బాలికలు పాల్గొంటుండగా చంద్రిక కథ విభాగంలో తన కథను మూడు నిమిషాల్లో వినిపిస్తుంది. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ లు, కేంద్ర సాహిత్య అకాడమీ ఆవార్డు గ్రహీతలు , ప్రఖ్యాత బాల సాహితీవేత్తలు, జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థినికి అరుదైన అవకాశం కల్పించినందుకు తానా ఆధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి ,తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూరప్రసాద్ ,సమన్వయకర్త చిగురుమల్ల శ్రీనివాసుకు కృతజ్ఞతలు. బాలసాహితీవేత్త కవి రచయిత తెలుగు ఉపాధ్యాయులు కోండ్రు బ్రహ్మంగారి ప్రోత్సాహంలో చంద్రికకు ఈ అవకాశం లభించడం ముదావహం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా దుర్గాభవాని తెలిపారు.

# పాపన్నపేట విద్యుత్ ఏడిఈ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట విద్యుత్ ఏడిఈగా వెంకటేశ్వర్లు గురువారం రోజు పదవీ బాధ్యతలు చేపట్టారు. జిన్నారం ఏఈ గా పనిచేస్తున్న ఆయన ఏడిఈ గా పదోన్నతిపై ఇక్కడికి బదిలీపై వచ్చారు. పాపన్నపేట విద్యుత్ కార్యాలయంలో ఆయనకు ఇంచార్జ్ ఏడిఈ మోహన్ బాబు ఛార్జ్ అప్పగించారు. అనంతరం ఆయనను సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంది, వినియోగ దారులందరి సహకారంతో అందరికీ అందుబాటులో ఉండి తమ సేవలందిస్తానన్నారు. ఎడీఈ వెంకటేశ్వర్లు ను సన్మానించిన వారిలో పాపన్నపేట, టేక్మాల్, అల్లాదుర్గం ఏఈలు నర్సింలు, ఉదయ భాస్కర్,నవాజ్,యాసిన్ అలీ,సబ్ ఇంజినీర్ లు నర్సింలు,శంకర్, ఆర్టిజన్ మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# పొదిల వారి వివాహ వేడుక







**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మంసీనియర్ కాంగ్రెస్ నాయకులు. మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు పొదిల రవికుమార్-శశికళ దంపతుల కుమార్తె డాక్టర్ ఐశ్వర్య వివాహ వేడుక ఖమ్మం లక్ష్మీ గార్డెన్ నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ (జి ఎం ఏ) అమెరికా కన్వీనర్ సంఘాని రజనీకాంత్, సూర్యపేట జిల్లా నాయకులు శ్రీనివాస్ పటేల్, మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, మహిళా జిల్లా అధ్యక్షులు పగడాల మంజుల,సిపిఎమ్ నాయకులు యర్రా శ్రీనివాసరావు,మెంతుల శ్రీశైలం, పసుపులేటి దేవేందర్, లక్ష్మీ,కొత్త సీతారాములు,కనిశెట్టి నర్సయ్య, తాళ్లూరి హనుమంతరావు, కట్ల రంగారావు,గోవింద్ శ్రీనివాసరావు,సూరంశెట్టి నాగభూషణం,సూరంశెట్టి భాస్కర రావు,రంగిశెట్టి కోటేశ్వరరావు,మదూరి పూర్ణచంద్రరావు, సముద్రాల శ్రీనివాస్, రాపర్తి శరత్,పొన్నం వెంకటేశ్వర్లు, చామకూరి వెంకట నారాయణ, మదూరి ప్రసాద్,వేముల కృష్ణ ప్రసాద్,దండి ,హశ్యామ్, ప్రేమ్ , బచ్చు మధు, పసుపులేటి నాసరయ్య,ఆకుతోట శేఖర్,కొత్త రామారావు, చౌడం నరసింహారావు,పసుపులేటి వెంకట్, దుర్గ, జి శ్రీదేవి, హారికా నాయుడు,జివివిఎల్ నరసింహారావు, కోనేటి నారాయణ, సి హెచ్ విప్లవ్ కుమార్, తిరుమలశెట్టి జయప్రకాశ్,గీత వెంకన్న, సత్యాల మధు, బండారు నాగేశ్వరరావు, సంపటి శ్రీనివాస్, నరసింహారావు,మల్లెల రవీంద్ర ప్రసాద్, కాసిన్ని శ్రీనివాసరావు, బీరెడ్డి రమేష్, ఆర్ కె నాయుడు, ఎన్ హరీష్, సూరంశెట్టి శ్రీనివాసరావు, రామకృష్ణ, రమేష్, గోకుల్, దేవిశెట్టి వెంకటేశ్వరరావు, యాసా రామారావు, చెరుకూరి పూర్ణ, కట్ల సంతోష్, నాగరాజు, శ్రీకాంత్, బి శ్రావ్య, తాళ్ళూరి సోమయ్య మరియు ఆకుతోట ఉపేందర్ తదితరులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు చల్లగా వుండాలని దీవించారు.

# ఎన్నికల ముందుగాల గుర్తుకొస్తాయా హామీలు



## సర్పంచ్ ఎన్నికల ముందు చీరల పంపిణీపై బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకటరాములు గౌడ్ విమర్శలు

## గత సంవత్సరంలో ఎటుపోయిన ఈ చీరల పంపిణీ

**అక్షర విజేత గరిడేపల్లి :** సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చీరల పంపిణీకి తెరతీసిందని బిఆర్ఎస్ పార్టీ గరిడేపల్లి మండల ఉపాధ్యక్షులు పెండెం వెంకటరాములు గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఇవ్వాల్సిన చీరలను ఎన్నికల కోడ్ అమలుకి ఒక్కరోజు ముందు పంపిణీ చేయడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఓటరాజకీయమే లక్ష్యమై చీరల పంపిణీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలలో ఓటమి భయంతోనే తొందరపాటు చర్యగా చీరల పంపిణీ చేపట్టిందని వెంకటరాములు గౌడ్ అన్నారు. అది కూడా మహిళా సంఘాలకు మాత్రమే పరిమితం చేయడం ద్వారా మహిళలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఆంక్షలు లేకుండా చీరలు పంపిణీ చేశాం తమ నాయకుడు కేసీఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎప్పుడూ నిలబడ్డారని, పండగ వచ్చినప్పుడు ప్రతి మహిళ కళ్లలో ఆనందం కనపడాలని భావించి ఎటువంటి ఆంక్షలు లేకుండా చీరల పంపిణీ నిర్వహించారని ఆయన గుర్తుచేశారు. 'మహాలక్ష్మి పథకం కింద ?2,500 ఎందుకు ఇవ్వడం లేదు?' ప్రభుత్వం మహిళల పట్ల నిజమైన గౌరవం ఉంటే గతంలో ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం కింద ?2,500 వెంటనే చెల్లించాలన్నారు. కల్యాణలక్ష్మి కింద 'తులం బంగారం' ఇస్తామని చెప్పి ఓట్లు పొంది ఇప్పుడు మొండిచేయి చూపుతున్నారని ఆయన మండిపడ్డారు. గరిడేపల్లిమండలంలో 33 గ్రామాల్లో బిఆర్ఎస్‌నే గెలిపించాలి సమీప సర్పంచ్ ఎన్నికలలో గరిడేపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని వెంకటరాములు గౌడ్ పిలుపునిచ్చారు. "ఎన్నికల కోడ్‌కు ముందు రోజు చీరల పంపిణీ‰ª% ఇది పండుగ కానుక కాదు, పూర్తిగా ఓటరాజకీయమే" వెంకటరాములు గౌడ్

# తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి విద్యార్థులకు మోడల్ టెస్ట్







## టీజేయు విలేకర్లను అభినందించిన సీఐ ఈ హరికృష్ణ

**అక్షర విజేత,కమలాపూర్:** తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల్ లెవల్ ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ కమలాపూర్ మండల కేంద్రం కేంద్రంలోని స్థానిక ఉమామహేశ్వరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ కు కమలాపూర్ మండల పరిధిలోని పదవ తరగతి ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు దాదాపు 300 మంది పాల్గొన్నారని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపూర్ సీఐ ఈ హరికృష్ణ హాజరై మాట్లాడుతూ మార్చి లో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులను సంసిద్ధం చేయుట కొరకు వారిలోని సృజనాత్మకతను వెలికి తీయుటకు టీజేయు కమలాపూర్ ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహించడం గొప్ప విషయమని వారిని అయన అభినందించారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి కాకతీయ హై స్కూల్ విద్యార్థిని సలుపాల నేహ ద్వితీయ బహుమతి ఎంజేపి గర్ల్స్ విద్యార్థిని కుక్కల మహాలక్ష్మి, తిప్పారపు జాహ్నవి, తృతీయ బహుమతి విశ్వ భారతి హై స్కూల్ కి చెందిన విద్యార్థిని తుమ్మ శ్రీజ, ఎంజేపి బాయ్స్ స్కూల్ కి చెందిన విద్యార్థి బండి శివప్రసాద్ లు బహుమతులు గెలుచుకున్నారు. ఈ పోటీలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థినీ విద్యార్థులకు సీఐ ఈ హరికృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీఓ తోగరి హన్మయ్య తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామి అధ్యక్షులు పెర్క రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్ర ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు, వెంగళ విజయ్, జూపాక విక్రం, కుమ్మరి ప్రకాష్, ఎండీ సందాని ఎర్రం రమేష్, పుల్ల సందీప్, డాకూరి రాజశేఖర్, ఎర్రం రంజిత్,ఎలిమి రాజు,కొలుగూరి లక్ష్మణ్, పెర్క కళ్యాణ్, స్నేహ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారామ్ రెడ్డి, మరియు మాజీ ఎంపీపి మాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి కలెక్టర్







## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్షరవిజేత,టేక్మాల్ :** గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మెదక్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 06మండలాలైన , అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్ హవేలీ గన్పూర్, పాపన్నపేట , శంకరంపేట అ, 160 సర్పంచ్, 1402వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపధ్యంలో టేక్మాల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణ సిబ్బందికి యాంటీ రాబిస్ వ్యాక్సిన్



**అక్షర విజేత గాజువాక/ విశాఖపట్నం :** విశాఖ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు వీధి కుక్కల నియంత్రణ సిబ్బందికి రాబిస్ వ్యాధి రాకుండా యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ ను గురువారం వేశారు. జీవీఎంసీ పరిధిలో 50 మంది వీధి కుక్కలను పట్టుకునే సిబ్బందికి , శాస్త్ర చికిత్సలు నిర్వహించే వారికి వ్యాక్సిన్ వేశారు .వీధి కుక్కలను పట్టుకునేటప్పుడు , శాస్త్ర చికిత్సలు నిర్వహించినప్పుడు, మానవత దృక్పథంతో ప్రవర్తించి పట్టుకోవాలని కమిషన్ ఆదేశించారు.

# మెడికల్ షాపులో తనిఖీలు.. ఒకటి సీజ్



**అక్షర విజేత గాజువాక/ విశాఖపట్నం :** విశాఖలో పలుచోట్ల డ్రగ్ కంట్రోల్ సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ షాప్ లో తనిఖీలు చేపట్టారు. డాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోహన్ ఫార్మసీ దుకాణాలు నడుస్తున్నాయి. వీటిపై పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేసి ఎంవిపి బ్రాంచ్ సీజ్ చేశారు. వన్ టౌన్,ఇసుకతోట ,ఎంవీపీ ,కంచరపాలెం, మల్కాపురం షాపులకు నోటీసులు జారీ చేసినట్లు డ్రగ్ కంట్రోల్ తెలిపారు. అధిక ధరలు కాలం చెల్లిన మందులు ఉన్నాయని చెప్పారు.

# తొలి రోజు ఎనిమిది మంది సర్పంచుల నామినేషన్ల స్వీకరణ..



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పంచాయతీ ఎన్నికల సందర్భంగా తొలిరోజు పెద్ద శంకరంపేట మండలంలో గురువారం సాయంత్రం వరకు 8 మంది సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దరఖాస్తు చేసినట్లు పేట ఎంపీడీవో షాకీర్ అలీ తెలిపారు.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట్.. కోలపల్లి.. రామోజీ పల్లి... మూసాపేట్ ఉత్తరూర్ . టెన్కటి గ్రామాలకు ఒక్కొక్క దరఖాస్తు చొప్పున ఈరోజు పల్లి సర్పంచ్ స్థానానికి రెండు నామినేషన్లు వచ్చాయని ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఆరే రమేష్ ఎంపీ ఓ క్రాంతి కుమార్ ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు..

# ఎస్పీఎమ్ యాజమాన్యం వైఖరి వల్ల కార్మికులకు తీరని నష్టం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లోని సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ ప్రొటెక్షన్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 2381 ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాలతో యూనియన్ అధ్యక్షులు కొంగ సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.. సమావేశంలో యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గోలెం వెంకటేశం మాట్లాడుతూ సిర్పూర్ పేపర్ మిల్లు లో పనిచేస్తున్న శాశ్వత కార్మికులకు జెకే యాజమాన్యం జీతం స్లిప్ లలో ఓటి అని చూపించకుండా గుడ్ విల్ అని చూపిస్తూ ఓటి (వర్క్ టైం) డబ్బులను కూడా జీవితంలో కలిపి చూపించడం వల్ల అనారోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రమాదాలు జరిగినప్పుడు రెస్టులో ఉన్న కార్మికులు ఇఎస్ఐసి లోకల్ ఆఫీస్ లో లీవులు పెడితే లీవ్ డబ్బులు ఇవ్వడం కుదరదని లోపల ఆఫీస్ సిబ్బంది చెప్పి కార్మికుల నానా ఇబ్బందులు పెట్టడం లీవ్ పెట్టిన సమయంలో కుటుంబ అవసరాలకు ఇబ్బంది పడుతున్న కుటుంబాలు కార్మికులు, అయినా సిర్పూర్ పేపర్ మిల్లు తన వైఖరి మార్చుకోక జీతం స్లిప్ లలో ఓటి అని చూపించాలని , క్రితం మాదిరిగానే ఓటి చేసిన కార్మికులకు వేరే జీతం స్లిప్పులు ఇవ్వాలని , సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ 2381 నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు పత్రికా సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు యూనియన్ ఉపాధ్యక్షులు మూగళ్ల శ్యామ్ రావు, శీలం రాజమౌళి, కాంట్రాక్ట్ కార్మిక నాయకులు తన్నీరు పోచంలు పాల్గొన్నారు

# మురుగుపారుదల వ్యవస్థను మెరుగుపరుస్తాం: ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** పట్టణంలో మురుగునీటి పారుదల వ్యవస్థనుసాఫీ మెరుగు పరుస్తామని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థ పనితీరును క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీ అవుట్లెట్లు సరిగా లేకపోవడంతో మురికినీటి ప్రవాహం సరిగా జరగడం లేదని,అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించకూడదని, ప్రజారోగ్య పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో డివిజనల్ సర్వే ఇన్చార్జి అధికారి రామకృష్ణ, ఎమ్మార్వో సునీల్ కుమార్, ఏ సిటీ సీతారాం, ఎం ఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి జగదీష్, చాపల రమేష్, అడ్డగర్ల సురేష్, మద్దాల మణికుమార్ , పై బోయిన వెంకటరమణయ్య, రామ శెట్టి సురేష్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చిలకలూరిపేట రాజకీయాలపై చర్చ

**జనసేన ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ గారి తో యువ నాయకులు మండలనేని చరణ్ తేజ భేటీ**



**చిలకలూరిపేట అక్షర విజేత :** జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం మంగళగిరిలో పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ గారి ని చిలకలూరిపేట నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలు, మరియు యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింత క్రియాశీలంగా భాగస్వామ్యం చేయడం వంటి అంశాలపై వారు ప్రధానంగా చర్చించారు. యువ నాయకులు చరణ్ తేజ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలను, ప్రజల సమస్యలను తాళ్లూరి రామ్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణపై కూడా వీరిద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీ చిలకలూరిపేట జనసేన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని రాజకీయవిశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కనకమహాలక్ష్మీ అమ్మవారి తొలి పూజలు ఘనంగా ప్రారంభం





**అక్షర విజేత గాజువాక /విశాఖపట్నం :** బురుజుపేట కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ఈ ఏడాది తొలి పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం రాత్రి నుంచే భక్తులు భారీగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మార్కండేయ లక్ష్మీనారాయణ కుటుంబం తొలి పూజల నిర్వహణ బాధ్యతలు స్వీకరించగా, ఆలయంలో ప్రత్యేక అలంకరణలతో భక్తి శ్రద్ధల మధ్య కార్యక్రమాలు జరిగాయి. పూజల కోసం వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది.

## తొలి రోజు ఎనిమిది మంది సర్పంచులు నామినేషన్ల స్వీకరణ



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పంచాయతీ ఎన్నికల సందర్భంగా తొలిరోజు పెద్ద శంకరంపేట మండలంలో గురువారం సాయంత్రం వరకు 8 మంది సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దరఖాస్తు చేసినట్లు పేట ఎంపీడీవో షాకీర్ అలీ తెలిపారు.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట్.. కోలపల్లి.. రామోజీ పల్లి... మూసాపేట్, ఉత్తుల్లూర్. టెన్కటి గ్రామాలకు ఒక్కొక్క దరఖాస్తు చొప్పున విరోజ్ పల్లి సర్పంచ్ స్థానానికి రెండు నామినేషన్లు వచ్చాయని ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఆరే రమేష్, ఎం పీ ఓ క్రాంతి కుమార్ ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు..

## బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి



**తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి అధికారులు నాయకులు తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ టి ఎల్ సరస్వతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాల నివారణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యంలో వివాహాలు జరిగితే వచ్చే శారీరిక మానసిక ఆర్థిక సమస్యలు పై గ్రామ స్థాయి, సీఎం పీవోస్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు ప్రతినెల మొదటి మూడవ శుక్రవారలలో కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణం కోసం తల్లితండ్రులు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చిన్న వయసుల్లో వివాహాలు చేసి తమ భారాన్ని వదిలించుకోవాలనే ఆలోచనతో తల్లిదండ్రులు బాల్యవాహాలు చేయడానికి ప్రయత్నిస్తున్నార నీ ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా బాలికలు శారీరక మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని పెళ్లి వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని ఆమె సూచించారు. జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలు , దేశాలు వెళ్లిన కుటుంబాలలో బాలికలను సరి అయిన సంరక్షణలో ఉంచేందుకు కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎంపీడీవో చంద్రశేఖరం మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన కొలది కంప్యూటర్, సెల్ఫోన్ లాంటి వస్తువులను వినియోగించుకొని తప్పుదోవ పడుతున్నారనీ అలాంటి మార్గంలో వెళ్ళనీయకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహ రహిత సమాజం కొరకు ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కలిగి ఉంటే ప్రభుత్వం చేస్తున్న కృషికి సహకారం దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు డి ఎస్తేరు రాణి, జి బేబీ, సిహెచ్ దుర్గ భవాని, శ్రీదేవి , పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ













**సునిత రెడ్డి, ఐపీఎస్.,**

**సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలపై కఠిన పర్యవేక్షణ**

**జిల్లావ్యాప్తంగా బందోబస్తు పటిష్ఠం %-% సమస్యాత్మక గ్రామంపై ప్రత్యేక నిఘా**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు కఠినంగా వ్యవహరిస్తాం**

**అక్షర విజేత,, ఏదుల :** గురువారం రోజు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల దృష్ట్యా గోపాల్ పేట్, మండలంలోని గోపాల్ పేట్, తాడిపత్రి, గ్రామపంచాయతీలు మరియు ఎదుల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదుల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ మరియు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., గారు ఆకస్మికంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో ఎస్పీ గారు ప్రత్యేకంగా మాట్లాడి, ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరుగేలా పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...**

ఎన్నికలలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు. ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు." అని స్పష్టం చేశారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ గారు తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర్ రావు, కొనపర్తి సిఐ కృష్ణయ్య గోపాల్పేట్ ఎస్సై, నరేష్, రేవల్లి ఎస్సై, రజిత, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చి...పదవిదక్కాక రైతుల్ని.. సాగును నిండా ముంచిన ఘనుడు జగన్ : ప్రత్తిపాటి





**గణపవరం అక్షర విజేత :** 2019 ఎన్నికలకు ముందు రైతులకిచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు చేయని రైతు ద్రోహి జగన్ : ప్రత్తిపాటి ఏటా రూ.13,500 రైతు భరోసా సాయం.. రూ.3వేలకోట్ల ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్ల విపత్తుల సాయం.. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్యాలెస్ లో భద్రపరిచింది జగన్ కాదా? ప్రత్తిపాటివ్యవసాయాధారిత దేశంలో ఏ రాజకీయ నాయకుడు చేయనంత అన్యాయం, ద్రోహం, మోసం జగన్ రాష్ట్ర రైతాంగానికి, వ్యవసాయానికి చేశాడని, 2019 ఎన్నికలకు ముందు అధికార కాంక్షతో అన్నదాతలకు అడ్డగోలుగా హామీలిచ్చి, ముఖ్యమంత్రి అయ్యాక వారిని నిండా ముంచిన రైతుద్రోహి జగన్ అని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం రాత్రి నాదెండ్ల మండలం గణపవరంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. గ్రామలోని రైతుల ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. ప్రభుత్వం ఆచరణలో పెట్టాలనుకుంటున్న పంచసూత్రాల ప్రాముఖ్యతను వివరించి, ఏం పంటలు వేశారు..ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రహరీ చుట్టూ రూ.10లక్షలతో నిర్మించే డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ధరల స్థిరీకరణ, విపత్తుల నిధితో రైతుల్ని ఆదుకుంటానన్న జగన్ .. చివరకు తన నిధిని మాత్రం బాగా పెంచుకున్నాడు. ఐదేళ్లపాటు రైతుల్ని, వ్యవసాయాన్ని పూర్తిగా విస్మరించి, న్యాయం చేయమని అడిగిన రైతుల్ని ఇష్టానుసారం దూషించి, కేసులు పెట్టించిన వైసీపీనేతలు.. జగన్, నేడు రైతులకు అన్యాయం జరుగుతుందని మొసలికన్నీరు కారుస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారం కోసం రైతుల్ని పావులుగా వాడుకొని, చివరకు ముఖ్యమంత్రి అయ్యాక వారిని మోసగించిన ఏకైక నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడన్నారు. రైతుభరోసా కింద ఏటా ప్రతిరైతుకు రూ.13,500 ఆర్థిక సాయం అందిస్తానన్న జగన్ చివరకు అరకొరగా, కొందరు రైతులకే రూ.7,500లు ఇచ్చింది జగన్ కాదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రూ.3 వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేలకోట్ల ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తానని చివరకు తన నిధిని మాత్రం జగన్ బాగా పెంచుకున్నాడన్నారు. రైతులకు ఏర్పాటు చేస్తానన్న నిధులు ఏ ప్యాలెస్ లో దాచాడో జగన్ ఇప్పటికైనా చెప్పాలన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ జలసిరి పథకాన్ని తలదన్నేలా వైఎస్సార్ జలకళ పథకం ద్వారా నీళ్లు లేని ప్రతి రైతు పొలంలో ఉచితంగా బోర్లు వేయిస్తానన్న జగన్ చివరకు పంటకాలువల్ని కూడా పిచ్చిమొక్కలతో నింపాడన్నారు. కమీషన్ల కక్కుర్తితో పోలవరం సహా కీలక సాగునీటి ప్రాజెక్టుల్ని పడుకోబెట్టిన ఘనుడు జగన్ అని ప్రత్తిపాటి చెప్పారు. రైతులు ఉచితంగా తమ ఉత్పత్తులు నిల్వచేసుకోవడానికి, నియోజకవర్గానికో శీతలగిడ్డంగిని నిర్మిస్తానన్న జగన్ హామీ ఏమైందో రైతులే ఆలోచించాలన్నారు. మెడికల్ కాలేజీల్లానే శీతల గిడ్డంగులు కూడా కాగితాలపైనే పూర్తయ్యాయని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికి రూ.7లక్షల బీమాసాయం అందిస్తానన్న జగన్.. చివరకు తమకు న్యాయం చేయమని కోరిన రైతులపై అక్రమ కేసులు పెట్టించి జైళ్లపాలు చేశాడన్నారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే.. జగన్ రైతులకు చేసిన మోసాల జాబితా కొండవీటి చాంతాడునే మించిపోతుందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ పెంట్యాల శేషయ్య, టీడీపీ నాయకులు కెల్లంపల్లి ఆచయ్య, వలేటి హిమవంతరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే బాల్య వివాహాల నిర్మూలన





**సిడబ్ల్యూసీ చైర్పర్సన్ భారతరాణి**

**ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దాం**

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత.**

**అక్షర విజేత ఖమ్మం :** ప్రజల భాగస్వామ్యంతో బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమవుతోందని, ఖమ్మం జిల్లాలో నేటి నుండి ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దామని జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ గుంటుపల్లి భారతరాణి పిలుపునిచ్చారు. నవంబర్ 27 జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని స్థానిక గాంధీ చౌక్ నందు బాలికల జూనియర్ కళాశాలలో గురువారం వందరోజుల బాల్య వివాహ నిరోధక కార్యాచరణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ... బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని ప్రజలు, యువత, కౌమార బాలబాలికలు, అధికారులు ఇలా అందరి సమన్వయం, సమిష్టి కృషితో ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్య వివాహాలను మనం ఖమ్మం జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు. బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాతనే వివాహం గురించి ఆలోచించాలని బాలలకు సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు ఎవరైనా చేసినా, ప్రోత్సాహించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాలల సమస్యల పరిష్కారానికి 'చైల్డ్ హెల్ప్ లైన్ 1098' కి ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ మాట్లాడుతూ.. ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాలు, చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువుకోవాలని, చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ వాణి హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాలపై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత జిల్లాగా ఖమ్మంను ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున డాక్టర్ డాక్టర్ బిందు శ్రీ హాజరై మాట్లాడుతూ.. చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన



బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు, మానసిక, శారీరక ఇబ్బందులు, మాతా శిశు మరణాలు, రక్తహీనత, సుఖవ్యాధుల సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం, మెమొంటోలు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే శిశు సంక్షేమ శాఖ ఉమెన్ హబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లుల పోటీలలో విజేతలకు మెమొంటోలు సర్టిఫికెట్లను అతిధులు అందరి చేతులమీదుగా అందించడం జరిగింది. అనంతరం బాల్యవివాహాలను జరుపబోము, ప్రోత్సహించబోము అని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె. శ్రీనివాస్, డైరెక్టర్ పోపూరి వాణి, హరి ప్రసాద్ రావు, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ సెల్ బాధ్యులు ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఆరోగ్యశాఖ బాధ్యులు డాక్టర్ బిందుశ్రీ, శారద దుర్గ సుబ్రమణ్యం, వుమన్ హబ్ బాధ్యులు సమిరీన్, నరేష్, భాస్కర్ రాందాస్, రవీందర్, రవిచంద్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకపక్ష నిర్ణయం రాజ్యాంగ విరుద్ధం








ఏఐటీయూసీ నేతల నిరసన

**తాడేపల్లిగూడెం )అక్షర విజేత) :** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: కార్మిక సంఘాలతో చర్చించ కుండా లేబర్ కోడ్లను ఏకపక్షంగా అమలులోకి తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమని, తక్షణం లేబర్ కోడ్లను ఉపసంహరించాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్త నిరసనదినం లో భాగంగా ఎఐటియుసి ఏరియా సమితి ఆధ్వర్యంలో వందలాదిమంది కార్మికులు భారీర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ డిపో వద్ద అంబేద్కర్ చిత్రపటంతో రోడ్డుపై బైఠాయించి కార్మిక కోడ్లు రద్దు చేసేవరకూ పోరాడుతామని నినాదాలు చేశారు. కార్మికులనుద్దేశించి సోమసుందర్ మాట్లాడుతూ కోట్లాదిమంది కార్మికుల,ఉద్యోగుల జీవితాలను ప్రభావితం చేసే లేబర్ కోడ్లను రూపొందించే క్రమంలో ప్రభుత్వం కార్మిక సంఘాలను చర్చలకు పిలవలేదని, పార్లమెంటులో కూడా వీటిపై చర్చ జరగలేదని విమర్శించారు. ప్రతిఏటా జరపాల్సిన ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ను పదేళ్లుగా నిర్వహించలేదని గుర్తు చేశారు. దేశంలో జిడిపి , ఉత్పాదకత , పెరగాలంటే పారిశ్రామిక శాంతి అవసరమని, అయితే కేంద్రం ఏకపక్ష, నియంతృత్వ ధోరణులతో వ్యవహరిస్తే పారిశ్రామిక అశాంతి మాత్రమే మిగులుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా లేబర్ కోడ్ల అమలును నిలిపి, కార్మిక సంఘాలతో చర్చల ప్రక్రియను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎఐటియుసి ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 29 కార్మికచట్టాలు రద్దు చేయడంతో కార్మికుల జీవితాలు మరింతగా దిగజారిపోతాయన్నారు. కనీస వేతనం 35 వేలు, కనీస పింఛను తొమ్మిది వేలు చేయాలని డిమాండ్ చేశారు. ఏరియా కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ లేబర్ కోడ్లతో ఉన్న హక్కులు సైతం హరించుకుపోతాయని, దాంతో కార్మికులను కార్పొరేట్ సంస్థల దయా, దాక్షిణ్యాలకు వదిలేసినట్లు అయ్యిందని అన్నారు. లేబర్ కోడ్లు పారిశ్రామిక వేత్తలకు మాత్రమే పనికొస్తాయనీ, కార్మికులకు హాని చేస్తాయని అన్నారు. ఏరియా కార్యనిర్వాహక అధ్యక్షులు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ లేబర్ కోడ్లను ఉపసంహరించే వరకూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పోరాటం సాగిస్తారని అన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, పి.ఎఫ్, ఇఎస్ ఐ వంటి కనీస హక్కులు రద్దయితే కార్మికులు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. వెంటనే పీఆర్సీ ప్రకటించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరేళ్లుగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, ఇప్పటికైనా వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి ఏరియా కార్యనిర్వహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇప్పటికే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కారం కావడంలేదని, ఉన్న చట్టాలు రద్దయితే వారి పరిస్థితి దుర్భరం అవుతుందని అన్నారు. వివిధ అనుబంధ సంఘాల నాయకులు బోడపాటి నాగేశ్వరరావు , కోడె సాయిబాలాజీ, పంతం రామకృష్ణ, కంకిపాటి రాజు, అల్లం కుమారస్వామి , ముత్యాల జగదీష్, కొడమంచిలి చంద్రరావు, ఉప్పాటి నాగరాజు, తాడికొండ కనకలక్ష్మి, మండెల్లి జయసుధ, శారమ్మ, చాపల సావిత్రి, రౌతు రాజేష్ , శివశంకర్ ధనాల రవి, బొబ్బిలి రామాంజనేయులు, కళింగపట్నం శ్రీనివాస్, పెద్దిరాజు, లక్కవరపు శ్రీను, తాడేపల్లి వెంకటేష్ , చల్లా అశోక్ , యాలం నర్సన్న, కుంచె ఏడుకొండలు, గాది శ్రీను, వెంకటరెడ్డి, దాసరి విజయకుమార్, బిరుదుగడ్డ నానీ, మేళం నాగరాజు, పిట్టా సాగర్ బాబు, తలకాయల కృష్ణంరాజు, కుంచె నారాయణమూర్తి , కర్రి వీర వెంకట సత్యనారాయణ, బి.రామ్మోహన్, మాదాసు సత్యనారాయణ, జి .వెంకటలక్ష్మి, ఎస్.వీరలక్ష్మి, కే.సత్తిబాబు, కొటుం నాగేశ్వరరావు, తదితరులు నాయకత్వం వహించారు. తొలుత కార్మికులు అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ డిపో ఎదుట బైఠాయించారు. లేబర్ కోడ్ల గెజెట్ ప్రతులను దగ్ధం చేశారు. పది అనుబంధ సంఘాలకు చెందిన వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# “స్నేహానికి సంజీవ్ సాక్ష్యం: షాబాద్ యువనేత గోపాల్‌కు సహాయం”

షాబాద్ బీఆర్ఎస్ యువనేత ముక్కు సంజీవ్,
%ూఎ% డిగ్రీ 2003%-%04 బ్యాచ్ స్నేహితులతో
కలిసి అనారోగ్యం కారణంగా షుగర్ వచ్చి
ఇబ్బందులు ఎదుర్కొంటున్న గోపాల్‌కు ?38,000
ఆర్థిక సహాయం అందించారు.

గోపాల్‌కు ?38,000 ఆర్థిక తోడ్పాటు

డిగ్రీ బ్యాచ్ స్నేహితునికి తోడు నిలిచిన నాయకుడు



**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ముక్కు సంజీవ్ తన సామాజిక బాధ్యతను చాటుకుంటూ మరో మంచి పని చేశారు. ఎస్వీపి డిగ్రీ కాలేజ్ 2003%-%04 బ్యాచ్‌లో కలిసి చదువుకున్న స్నేహితుడు, నవాబ్పేట్ మండలం మహబూబ్‌నగర్ జిల్లా దయపట్టులపల్లి గ్రామానికి చెందిన గోపాల్ అనారోగ్యం, షుగర్ సమస్యలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలిసిన వెంటనే సంజీవ్ వెంటనే ముందుకు వచ్చారు. సంజీవ్‌తో పాటు రాధాకృష్ణ, నర్సింహులు, శ్రీను, యెల్లయ్య తదితరులు కలిసి గోపాల్‌కు ?38,000 ఆర్థిక సహాయం అందించారు. కష్టకాలంలో స్నేహితుడి పక్కన నిలబడి, అవసరమైన వేళ తోడ్పాటు అందించడాన్ని గ్రామస్తులు మరియు బ్యాచ్‌మేట్లు అభినందించారు. షాబాద్ ప్రాంతంలో ఈ సహాయక చర్య మంచి చర్చనీయాంశంగా మారింది. యువతలో సేవాభావం, స్నేహబంధం ఎంత గొప్పదో చూపించే ఉదాహరణగా నిలిచింది.

# బాల్యం అంటే బాంధవ్యం కాదు.. భవితవ్యం..

బాల్యవివాహాలు ఆపేద్దాం.. నారీ శక్తిని చాటుదాం..

షాద్ నగర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలు..

ప్రత్యేక ప్రత్యేక ప్రచార ప్రారంభించిన ఫరూక్ నగర్ ఎంపీడీవో బన్సీలాల్.






**అక్షర విజేత షాద్నగర్ :** బాల్యవివాహాలకు శాశ్వత విముక్తి కల్పించే దృక్పథం.. ఆకట్టుకుంటున్న మహిళా శిశు సంక్షేమ శాఖ. బాల్య వివాహం భవితవ్యాన్ని బంధి చేస్తుంది.. చిన్న వయసులో పెళ్లి ఆరోగ్యాలకు ప్రమాదంగా మారుతుంది.. నారీశక్తి వంటింటికి పరిమితమైపోతుంది.. అందుకే దీనిని రూపు మాపాలని కృత నిశ్చయంతో ముందడుగు వేసింది మహిళా, శిశు సంక్షేమ శాఖ. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం బలి వివాలకు వ్యతిరేకంగా ప్రచార రథాన్ని ఏర్పాటు చేశారు. విభజన రథాన్ని ఫరూక్ నగర్ ఈ వీడియో బన్సీలర్ చేతుల మీదుగా ప్రారంభించారు. వృద్ధులు, వికలాంగుల శాఖ సౌజన్యంతో ఒక ప్రచార రథాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలో ప్రజల్లో చైతన్యం తెచ్చే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తుంది. బాల్య వివాహం అనే వేడుక బాల్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తుందని, చిన్న వయసులో పెళ్లి చిన్న తప్పు కాదు.. పెద్ద ప్రమాదమని పలు నినాదాలతో గ్రామీణ ప్రాంతాలలో తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు. బాల్యవివాహాలను ఆపండి అంటూ బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, బాల్య వివాహాలు చేయడం వల్ల తీసుకోబడే చట్ట పరమైన చర్యలు సూచిస్తూ కరపత్రాలను తయారుచేసి ఊరురా పంచుతున్నారు.. మారుతున్న కాలంతో పాటు గ్రామీణ ప్రజలు మారి ఇలాంటి వివాహాలకు బాలికలను దూరంగా ఉంచి చక్కని చదువుల ద్వారా వారికి భవిష్యత్తు అందించాలన్న లక్ష్యంతో షాద్ నగర్ ఐసిడిఎస్ శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయం. వంద రోజులపాటు బాల్య వివాహాలపై అవగాహన చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఎంపీడీవో బస్సుల ప్రచార రథం ప్రారంభించిన కార్యక్రమంలో సుపరిండెంట్ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ వెంకటమ్మ, విజయలక్ష్మి, సంధ్యారాణి, దివ్య, లక్ష్మీబాయి, అండాలు, పద్మ, శివరాణి, జయలక్ష్మి, సమంత, జ్యోత్స్న, గీత ఐసిపిఎస్ ప్రశాంతి బృందం పాల్గొన్నారు.

**వివాహాలను అడ్డుకోవాల్సిందే..**

బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన అడ్డుకునే దిశగా వాటి నియంత్రణకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుందనీ అధికారులు ప్రభుత్వ సిబ్బంది తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పురుషుడి వివాహ వయస్సు 21 సంవత్సరాలు కాగా, స్త్రీల వివాహ వయసు 18 ఏళ్లు తప్పనిసరిగా ఉండాలని నిర్ణయించింది. ఈ క్రమంలోని ఎక్కడ బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందిన జిల్లా బాలల సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో అధికారులు అక్కడికి చేరుకొని ఈ వివాహాలను అడ్డుకుంటున్నారు. వివాహాలను అడ్డుకోవడమే కాకుండా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. బాల్య వివాహం చేసినా, అందుకు ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇలాంటివి చోటు చేసుకోకుండా ఎక్కడ జరిగిన సమాచారం అందించేలా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సర్పంచులను సహకరించాలని కోరుతున్నారు. ఇలాంటివి పూర్తిస్థాయిలో అడ్డుకునేందుకు ముందడుగు వేస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో బాల్యవివాహాలు పెద్ద ఎత్తున తగ్గుముఖం పట్టేందుకు అవకాశం ఉంది..

## పది పెక్సీలు వేయటంకాదు

# పది మందికి ఆకలి తీర్చండి



**అక్షర విజేత గోపాళపట్నం::** పుట్టినరోజు కు ఫ్లెక్సీలు పండుగరోజు ఫ్లెక్సీలు, ఆహ్వానం కు ఫ్లెక్సీలె ఊరూ వాడా ఫ్లెక్సీలు ఫ్లెక్సీలు వీటివల్ల ఒకానొక సందర్భంలో ప్రమాదాలు కూడా జరిగాయి,గతంలొ వాల్ పోస్టర్స్ వచ్చేవి మైదాపిండి పేస్టుతొ గోడలకు అతికించెవారు,అదికూడా కొన్ని కొన్ని సందర్భాల్లో మాత్రమె,అవేంటంటె సినిమా పోస్టర్ లు,అలాగే బహిరంగ ప్రదేశాల్లో జరుగుతున్న సమావేశాలు తెలియజేస్తూ, భారిగా రాష్ట్ర స్థాయి లొ పండుగలు జరిగెటపుడూ ఇటువంటి పోస్టర్ లు కనిపించేవి,మరి వాటి స్థానంలో ఫ్లెక్సీలు ఎప్పటికి చిరిగిపోవు,తడిసిపోయాను, ఎక్కువకాలం మన్నుతాయి కనుక వీటి డిమాండ్ పెరిగింది,ఎక్కడ చూసినా ఇవె, వీటివల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు,సరికదా ప్రమాదాలు జరిగె అవకాశం ఉంది, రెండు రోజుల క్రితం స్థానిక తెదేపా యువనాయకుని జన్మదినం యువత ఘనంగా జరుపుకుని ఊరు వాడ స్థానిక యువతతోను పెద్దల ఆశీర్వాదం తోను పుట్టినరోజు ను పండగరొజు లాగ జరుపుకున్నారు,అయితే ఈ విధంగా ఫ్లెక్సీలు పెట్టడం వలన ప్రమాదాలు జరిగె అవకాశం ఉందని,రోజుకు పూటగడవని కూటికోసం ఎంతొమంది అన్నమో రామచంద్రా అంటు బస్టాండ్ లలోను రైల్వేస్టేషన్ లలోను నగరంలో పుట్పాత్లపైనా ఎవరైన ధర్మాత్ముడు పిడికెడు అన్నం కొరకు ఎదురు చూస్తూ కాలికొడుపుతొ కాళ్లు ముడుచుకొని పడుకుని ఉంటారు, అటువంటివారికి పిడికెడు అన్నం పెడితే నీ పుట్టినరోజు కు సార్ధకత ఏర్పడుతుంది అని పలువురు అభిప్రాయపడుతున్నారు, ఇటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు వలన ఎటువంటి ప్రయోజనం లేదని ఫ్లెక్సీలు పెట్టె నాయకులు,వాల్ల అభిమానులు, శ్రేయోభిలాషులు ఓ సారి ఆలోచించండి అంటూ మీ శ్రేయోభిలాషులు అభిమానులు కోరుకుంటున్నారు.

# గణపురం మండలంలో మొదలైన సర్పంచ్ నామినేషన్లు

అధికారికి నామినేషన్ పత్రాలను అందిస్తున్న సర్పంచ్ అభ్యర్థులు







**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలంలో స్థానిక ఎన్నికలలో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు మొదటి రోజు తమ తమ నామినేషన్లను ఎలక్షన్ అధికారి కి నామినేషన్ సమర్పించడం జరిగింది. ఈ నామినేషన్ ప్రక్రియలో భాగంగా గణపురం మండలంలోని వివిధ గ్రామాల లో సర్పంచ్ అభ్యర్థులు గణపురం మండల కేంద్రం నుంచి ఒకరు, మైలారం నుండి ఒక నామినేషన్ ,ధర్మరావుపేట నుండి ఒకటి, వెంకటేశ్వర్ల పల్లి రెండు, గొల్లపల్లి గ్రామం నుండి ఒకటి మొత్తం గణపురం మండల నికి సంబంధించిన మొదటిరోజు సర్పంచ్ అభ్యర్థులు ఆరుగురు, రెండు వార్డు నెంబర్లు వెంకటేశ్వర్ల పల్లె ఒకటి, గొల్లపల్లె ఒకటిఎలక్షన్ అధికారికి తమ యొక్క నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగిందని తెలిపారు.

# పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ నామినేషన్ల పరిశీలన

ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్పత్ నాయక్ %-% జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటన





**అక్షర విజేత మెదక్ :** పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న మొదటి దశ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్పత్ నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య కలిసి మంగళవారం పరిశీలించారు. నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు సిబ్బంది విధుల నిర్వహణ, పత్రాల పరిశీలన, అభ్యర్థుల మార్గదర్శకత వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు భారతి లక్పత్ నాయక్ మాట్లాడుతూ%ొ% గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా సజావుగా సాగేందుకు నామినేషన్ దాఖలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభ్యర్థులు సమర్పించాల్సిన అవసరమైన ధృవపత్రాలు, వ్యక్తిగత వివరాలు, అటాచ్మెంట్లపై స్పష్టతనిచ్చి వారికి సహకరించాలన్నారు. నామినేషన్ ఫారాల పరిశీలనలో తప్పులు గనుక కనిపిస్తే వెంటనే తెలియజేసి సరి చేసుకునే విధానం ఉండాలని ఆమె తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ%ొ% రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పారదర్శకంగా, నిష్పాక్షికంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం తమ ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. అధికారుల ఈ పర్యటనతో నామినేషన్ ప్రక్రియ మరింత క్రమబద్ధంగా కొనసాగుతోందని సిబ్బంది తెలిపారు.

# మాసాయిపేటలో ఆటో డ్రైవర్ అదృశ్యం



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన సందూరి యాదగిరి తండ్రి పోచయ్య వయసు 45 సంవత్సరం, వృత్తి ఆటో డ్రైవరు, ఈనెల తేదీ 24.11. 2025 నాడు ఉదయం ఎనిమిది గంటలకు తన ఆటో తీసుకొని కిరాయికి బయలుదేరి తిరిగి ఇప్పటివరకు ఇంటికి రాలేదు, చుట్టుపక్కల బంధువుల వద్ద ఎంత వెతికిన ఎలాంటి ఆచూకీ తెలియలేదు, ఇట్టి విషయంలో అతని భార్య అయినా సందూరి రేణుక ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి పరార్ ఇచ్చోడా లో విషాదం



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండల కేంద్రంలో దారుణ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కామగిరి గ్రామానికి చెందిన ఓలేం భూమన్న (65) గాంధీ నగర్ వద్ద జాతీయ రహదారి దాటుతుండగా, గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టి, అక్కడి నుండి పరారైంది వివరాలు తెలియాల్సి ఉంది.

# షాబాద్‌లో యువత క్రీడా ప్రతిభ దర్శనం

మైక్రోసాఫ్ట్ సహకారంతో యునైటెడ్ వే హైదరాబాదు నిర్వహించిన క్రికెట్, వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి.


షాబాద్ మైదానంలో క్రీడా మేళా

పిఆర్ఆర్ఎమ్ స్టేడియంలో క్రీడా హెూరు



**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలోని పీఆర్ఆర్ఎం స్టేడియం వద్ద మైక్రోసాఫ్ట్ సహకారం, యునైటెడ్ వే హైదరాబాదు ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి క్రికెట్ మరియు వాలీబాల్ క్రీడా పోటీలు నాలుగు రోజుల పాటు ఉత్సాహభరితంగా కొనసాగి విజయవంతంగా ముగిశాయి. షాబాద్ సీఐ కాంతా రెడ్డి, ఎంపిడిఓ అపర్ణ గారి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తి, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ముఖ్య వేదికగా నిలిచాయి. మొత్తం ఇరవై క్రికెట్ జట్లు, పద్నాలుగు వాలీబాల్ జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నాయి. ముగింపు కార్యక్రమానికి ఎంపిడిఓ అపర్ణ, షాబాద్ ఎస్సై శంకర్ రెడ్డి, యునైటెడ్ వే ప్రతినిధి రాములు మరియు బృంద సభ్యులు హాజరై విజేత జట్లను అభినందించారు. క్రికెట్ విభాగంలో కొమ్మరబండ జట్టు విజేతగా, షాబాద్ రాయల్స్ రన్నరప్‌గా నిలవగా, వాలీబాల్ విభాగంలో అంతారం జట్టు విజేతగా, సంకేపల్లి గూడ రన్నరప్‌గా నిలిచాయి. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడంలో సతీష్, ప్రశాంత్, రమేష్, మధు, స్రవణ్, శ్రీకాంత్, రిజ్వానా, ప్రవల్లిక, అనిల్, శ్రీపతి, అంజిలప్పతో పాటు యూత్ మరియు వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు.

# పర్యావరణ రాయబారిగా తెలుగు వ్యక్తి పీసీ ఆదిత్య నియామకం



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న శ్రీలంకకు చెందిన టి. బి. సి. ఇంటర్నేషనల్ ఎన్విరాన్మెంట్ సంస్థ పర్యావరణ భారతదేశ రాయబారిగా పీసీ ఆదిత్య నియామకం అయ్యారు. సినీ రంగంలో నిత్య ప్రయోగశిలి డాక్టర్ పిసి ఆదిత్య దర్శకత్వం వహించిన అనేక చిత్రాలలో, లఘు చిత్రాలలో ప్రకృతి పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తూ సమాజానికి సందేశాన్ని ఇస్తూ ఎన్నో చిత్రాలను సమాజానికిఅందించారు.వీటన్నిటిని పరిశీలించిన శ్రీలంకకు చెందిన టీబీసీ ఇంటర్నేషనల్ ఎన్విరాన్మెంట్ ఆదిత్యను తమ పర్యావరణ సేవా సంస్థ ద్వారా భారతదేశానికి గాను పర్యావరణ రాయబారిగా నియమించారు. ఈ మేరకు సంస్థ అధినేత డాక్టర్ బి ఎం. యు వాయిస్ పి.సి.ఆదిత్య కు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ రాయబారిగా పిసి ఆదిత్య నియమించడం పట్ల వారి అభిమానులు, శ్రేయోభిలాషులు దర్శకులుఆదిత్యనుఅభినందించారు.

# సమరానికి సై అంటున్న ఉమ్మడి గోపాల్పేట్.!

నామినేషన్ లిస్టులో సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులలో గోపాల్పేట్ నెంబర్ వన్ స్థానం

ఉమ్మడి గోపాల్పేట్ మండలంలో 31 మంది సర్పంచుల నామినేషన్

19 మంది వార్డ్ మెంబర్లు నామినేషన్




**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిబీ :** వనపర్తి జిల్లా ఉమ్మడి గోపాల్పేట్ మండల పరిధిలోని మూడు మండలాలలో గోపాల్ పేట్ మండలం ముందు స్థానంలో మొదటి రోజు నామినేషన్లను స్వీకరించింది. రెండో స్థానంలో రేవల్లి మూడో స్థానంలో ఏదుల నామినేషన్ ప్రక్రియ మొదటి రోజు జరిగింది. పూర్తి వివరాల ప్రకారం గోపాల్పేట్ మండలానికి సంబంధించి 13 మంది సర్పంచ్ అభ్యర్థులుగా, 10 మంది వార్డ్ మెంబర్లుగా నామినేషన్లు వేయడం జరిగింది, రేవల్లి మండలానికి సంబంధించి 12 మంది సర్పంచి అభ్యర్థులుగా, 8 మంది వార్డ్ నెంబర్లుగా నామినేషన్లు వేయడం జరిగింది. అదేవిధంగా ఏదుల మండలానికి సంబంధించి ఆరు మంది సర్పంచి అభ్యర్థులుగా, 1 వార్డ్ మెంబర్ గా నామినేషన్లు వేశారు. మొత్తం ఉమ్మడి గోపాల్పేట్ మండల వ్యాప్తంగా మొదటిరోజు 31 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు వేస్తే 19 మంది వార్డ్ మెంబర్లుగా వేయడం జరిగింది. ఎక్కువ శాతం గోపాల్పేట మండలం సంబంధించిన అభ్యర్థులే మొదటి రోజు ఎక్కువ నామినేషన్లు దాఖలు చేయడం ఉమ్మడి గోపాల్పేట్ మండలంలో రాజకీయం చర్చనీయంగా మారింది.

# మణికంఠుడి సేవలో బయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు



**అక్షర విజేత, తాండూరు** తాండూర్ పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి పట్టణానికి చెందిన కత్తి స్వామి ర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన మహా పడిపూజ సేవా కార్యక్రమంల్లో ఓ పాల్గొన్న ఆర్బిఎల్ సీఈఓ సరళ రెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిఅనంతరం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి కటాక్షంతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లుగా బియ్యన్ని శ్రీనివాస్ రెడ్డి దంపతులు తెలిపారు

# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల అధికారి






**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎలక్షన్ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జిల్లా ఎలక్షన్ అబ్జర్వర్ ఐఎఎస్ బి. భారతి లక్పతి నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ ఎం నాగేష్ సందర్శించారు. నామినేషన్ల దాఖలు చేయడానికి వచ్చిన అభ్యర్థులను నామినేషన్ కేంద్రంలో దరఖాస్తు స్వీకరించిన తర్వాత వీలైనంత తొందరగా పంపించాలి అని చెప్పారు. ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయాల పరిసరాలను పరిశీలించారు. మెదక్ జిల్లాలోని పలు ఎలక్షన్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాకీర్ అలీ, ఎంపీ ఓ క్రాంతి కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్, అరే రమేష్ ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ ను గురువారం పరిశీలించిన షాద్ న గర్ ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ. నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట సిఐ నరహరి, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీ ఓ కిష్టయ్య పాల్గొన్నారు..

# ఉచిత కంటి వైద్య శిబిరం రక్తదాన శిబిరానికి విశేష స్పందన







శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

ఆర్బీఓఎల్ సీఈఓ బయ్యని శ్రీనివాస్ రెడ్డి

**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణం సాయిపూర్ 11వ వార్డు లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం ఎల్.ఎన్. ఆర్. యువసేన మరియు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంటు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆర్బిఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో పేద ప్రజలు తమ కంటి సమస్యలను పరీక్షలు చేయించుకున్నారు మరోవైపు యువకులు రక్తదాన దానాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ సీఈఓ బియ్యన్ని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత సామాజిక సేవలో ముందుండడం ప్రశంసనీయం అని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని కొనియాడారు. అనంతరం బంటు వేణుగోపాల్ మాట్లాడుతూ శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లను వ్యక్తిగతంగా ప్రశంసించి, వారి సేవాస్ఫూర్తిని కొనియాడారు.సమాజానికి అండగా నిలుస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆయన అభిలషించారు.

# ఆత్మకూరు ఎం మండలంలో తొలి రోజే 57 నామినేషన్లు



**అక్షరవిజేత,యాదాద్రి భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభమైంది. తొలి రోజు నుంచే అభ్యర్థులు, కార్యకర్తలు నామినేషన్ కేంద్రాల్లో భారీగా హాజరయ్యారు. మండలంలోని మొత్తం 23 గ్రామపంచాయతీలకు గాను నామినేషన్లు స్వీకరణ సాగగా, తొలి రోజే 57 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎంపీడీవో రాములు నాయక్ వెల్లడించిన వివరాల ప్రకారం, 23 సర్పంచ్ పదవులకు 14 నామినేషన్లు, 192 వార్డులకు 43 నామినేషన్లు వచ్చాయని తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు కల్పించగా, అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. తొలి రోజే నుండే అభ్యర్థులు పోటీలోకి రావడంతో ఎన్నికల వేడి మండలంలో మొదలైంది. నామినేషన్ల స్వీకరణ మరికొన్ని రోజులు కొనసాగనున్న నేపథ్యంలో ఇంకా ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు ముందుకు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# రంగ రంగ వైభవంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవం

ఊరేగింపు, పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి వార్షికోత్సవ వేడుకల్లో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఊరేగింపులో అయ్యప్ప స్వాములతో కలిసి ముందుకు సాగారు. అదేవిధంగా తాండూరు పట్టణం భద్రేశ్వర దేవాలయంలో యువనాయకుడు రుద్రుపాటిల్ అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా రోహిత్ రెడ్డి దేవాలయాన్ని సందర్శించారు. అదేవిధంగా భద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు సద్ది వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు పంజుగుల శ్రీశైల్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మంకాల రాఘవేందర్, బీఆర్ఎస్పీ నాయకులు జోగుల ఎబినేజర్, సందీప్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు.

# టాప్ మేనేజ్మెంట్ పేరిట డీప్ ఫేక్ వీడియోలు నమ్మొద్దని కస్టమర్లకు ఎస్బీఐ హెచ్చరికలు

బ్యాంకు మేనేజ్మెంట్‌కు చెందిన వ్యక్తులవి అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న డీప్ ఫేక్ వీడియోలను నమ్మొద్దని ఎస్బీఐ కస్టమర్లను హెచ్చరించింది. ఆయా వీడియోల్లో పేర్కొన్న పథకాలతో బ్యాంకుకు గానీ, బ్యాంకు అధికారులకు గానీ ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫలానా పథకంలో పెట్టుబడి పెట్టాలంటూ సదరు వీడియోలో సలహాలు ఇస్తున్నారని, ఇటువంటి అసాధారణ, అవాస్తవమైన రాబడి ఇచ్చే హామీలను ఎస్బీఐ చేయబోనది పేర్కొంది. కనుక ఇటువంటి మోసపూరిత వీడియోల భారీన పడకుండా అప్రమత్తంగా ఉండాలంటూ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా ఎస్బీఐ పోస్ట్ పెట్టింది. భారీ రిటర్నులు లభిస్తాయంటూ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టాప్ మేనేజ్‌మెంట్ చెబుతున్నట్లు రూపొందించిన వీడియోలు సోషల్ మీడియా వేదికలపై హల్ చల్ చేస్తున్నాయి. దీనిపై స్పందించిన ఎస్బీఐ.. ఇవన్నీ నకిలీ వీడియోలని స్పష్టం చేస్తూ ఎక్స్ వేదికగా ప్రజలను అప్రమత్తం చేసింది.

# మూడోరోజు స్టాక్ మార్కెట్ల పతనం 502.25 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ త్వరలోనే వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్నది. ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధించవచ్చన్న ఊహాగానాలున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. అదే సమయంలో రూపాయి పతనం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మదుపరులు లాభాల స్వీకరణకు దిగుతుండడంతో మార్కెట్లన్నీ కుదేలవుతున్నాయి. బుధవారం వరుసగా మూడో రోజు మార్కెట్లు నష్టపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,666.26 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకున్నది. ఇంట్రాడేలో 80,868.02 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 80,050.07 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 502.25 పాయింట్ల నష్టంతో 80,182.20 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 137.15 పాయింట్లు పతనమై.. 24,198.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,379 షేర్లు పురోగమించాయి. మరో 2,456 షేర్లు పతనం కాగా.. మరో 92 షేర్లు మారలేదు. ఇక సెక్టోరల్ ఫ్రంట్‌లో ఫార్మా ఒకశాతం పెరిగింది. ఆటో, ఎనర్జీ, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, మీడియా, రియాల్టీ 0.5 శాతం నుంచి 2 శాతం వరకు దిగజారాయి. నిఫ్టీలో ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సిప్లా, విప్రో, బజాజ్ ఆటో లాభాల్లో సాగగా.. టాటా మోటార్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్టీపీసీ నష్టపోయాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున తగ్గాయి.

# స్కోడా కార్లు ప్రియం




స్కోడా కూడా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఉత్పత్తి వ్యయంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని, ఈ నూతన ధరలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన కైలాక్ మాడల్ ఈ పెంపు నుంచి మినహాయింపునిచ్చింది. దీంతో కుషక్, స్లావియా, సూపర్బ్, కొడిక్యూ మాడళ్లు మరింత ప్రియంకానున్నాయి. అలాగే జీప్, సిట్రోయిన్ మాడళ్ల ధరలను కూడా 2 శాతం పెంచుతున్నట్లు స్టెల్లాంటిస్ పేర్కొంది.

# పోకో నుంచి మరో ఎంట్రీ లెవల్ స్మార్ట్ ఫోన్ పోకో ఎం7 ప్రో 5జీ ఇవీ డిటెయిల్స్




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో తన పోకో ఎం7 ప్రో 5జీ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.13,999 పలుకుతుంది. అత్యంత అందుబాటు ధరలో ఉన్న స్మార్ట్ ఫోన్ ఇదే. 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీం డిస్ ప్లే, మీడియాటెక్ డైమెన్సిటీ 7025 అల్ట్రా ఎస్వోసీ, 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5110 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఇందులో డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. పోకో ఎం7 ప్రో 5జీ ఫోన్ 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.13,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,999 పలుకుతుంది. ఆలివ్ ట్విలైట్, లావెండర్ ఫ్రాస్ట్, లునార్ డస్ట్ పవర్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఈ నెల 20 నుంచి ఫోన్ల అమ్మకాలు ప్రారంభం అవుతాయి. 2160 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేటు, 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67-అంగుళాల ఫుల్ హెచ్డీం డిస్ ప్లే కలిగి ఉంటది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్ స్క్రీనింగ్ ఉంటుంది. 2100 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7025 అల్ట్రా ఎస్వోసీ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ ఔటాఫ్ బాక్స్ వర్షన్‌పై పని చేస్తుంది. రెండేండ్ల పాటు ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్స్, నాలుగేండ్లు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందిస్తామని పోకో తెలిపింది. 50-మెగా పిక్సెల్ సోనీ ల్వితియా ఎల్వైటీ 600 ప్రైమరీ సెన్సర్, 2-మెగా పిక్సెల్ మాక్రో సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 20-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. సెక్యూరిటీ కోసం ఇన్-డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ స్కానర్, 5జీ, డ్యుయల్ బాండ్ వై-ఫై కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

# మైసూర్ శాండల్ సబ్బు యజమాని ఎవరు? ప్రభుత్వానిదా..?లేక ప్రైవేట్ కంపెనీదా?




దీని సబ్బును కర్ణాటక ప్రభుత్వానికి చెందిన కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ తయారు చేస్తుంది. ఈ బ్రాండ్‌ను దేశవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికపై కంపెనీ పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 480 మంది కొత్త పంపిణీదారులను జోడించడం, జమ్మూ.. దక్షిణ భారతదేశపు ప్రముఖ బ్రాండ్ మైసూర్ శాండల్ సోప్ నటి తమన్నా భాటియాను తన కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. కంపెనీ ఈ సమాచారాన్ని సోషల్ మీడియా పోస్ట్ ద్వారా తెలిపింది. కానీ కంపెనీ ఈ నిర్ణయం తర్వాత ఇప్పుడు ఒక వివాదం తలెత్తింది. కన్నడ పరిశ్రమలో కూడా ప్రతిభావంతులైన నటీమణులు ఉన్నప్పుడు బయటి నటిని బ్రాండ్ ముఖంగా ఎందుకు చేశారని అడుగుతూ చాలా మంది కన్నడ సినీ నటులు, సోషల్ మీడియా వినియోగదారులు విమర్శలు గుప్పిస్తున్నారు.

**దక్షిణ భారతదేశంలోని ప్రముఖ బ్రాండ్:**

మైసూర్ శాండల్ సబ్బు దక్షిణ భారతదేశంలో సంవత్సరాలుగా విశ్వసనీయమైన పేరు. దాని మొత్తం అమ్మకాలలో దాదాపు 81 శాతం దక్షిణాది రాష్ట్రాల నుండే వస్తున్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ అతిపెద్ద వినియోగదారుల రాష్ట్రం. తరువాత తమిళనాడు, తరువాత కర్ణాటక ఉన్నాయి. వినియోగదారులకు ఈ బ్రాండ్‌తో లోతైన సాంస్కృతిక సంబంధం ఉంది. ఇది దక్షిణ భారతదేశంలో ఇప్పటికీ చాలా సందర్భోచితంగా ఉంటుంది.

**యజమాని ఎవరు?**

దీని సబ్బును కర్ణాటక ప్రభుత్వానికి చెందిన కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ (%ఖుణూ%) తయారు చేస్తుంది. ఈ బ్రాండ్‌ను దేశవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికపై కంపెనీ పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 480 మంది కొత్త పంపిణీదారులను జోడించడం, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, గుజరాత్, పంజాబ్ వంటి రాష్ట్రాలకు ఈ సబ్బు పరిధిని విస్తరించడం కంపెనీ వ్యూహం.

**రికార్డు టర్నోవర్**

మైసూర్ శాండల్ సబ్బును మాత్రమే కాకుండా శుభ్రపరిచే ఉత్పత్తులు, అగరుబత్తులను కూడా తయారు చేస్తుంది. అయితే మైసూర్ సబ్బు అత్యంత ప్రజాదరణ పొందింది. మార్చి 2024 చివరి నాటికి, కంపెనీ రూ. 1,500 కోట్ల రికార్డు టర్నోవర్‌ను సాధించింది. ఇది గత 40 ఏళ్లలో అత్యుత్తమ పనితీరు.

**100% స్వచ్ఛమైన గంధపు నూనెతో తయారు చేసిన సబ్బు:**

మైసూర్ శాండల్ సబ్బును ప్రత్యేకంగా చేసేది దాని 100% స్వచ్ఛమైన గంధపు నూనె. ప్రపంచంలో ఎలాంటి సింథటిక్ సువాసన లేని ఏకైక సబ్బు ఇదే. దీని సహజ గంధపు సువాసన చాలా కాలం పాటు ఉంటుంది. చర్మానికి చాలా మంచిదని కూడా పరిగణిస్తారు. ఇది భారతీయ సంప్రదాయం, సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా ఉంది. భౌగోళిక సూచిక ట్యాగ్‌ను పొందిన భారతదేశపు మొట్టమొదటి సబ్బు ఇది.

# రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను తలదన్నే బైక్.. హెూండా నుంచి ప్రీమియం క్రూయిజర్.. ధర ఎంతో తెలుసా?

రెబెల్ 500 ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందింది. హెూండా తన ప్రీమియం మోటార్‌సైకిల్ పోర్ట్‌ఫోలియో విస్తరణలో భాగంగా భారతదేశంలో మొదటిసారిగా ప్రారంభించబడింది. బ్లాక్-అవుట్ స్టైలింగ్‌తో కూడిన ప్రత్యేక రెట్రో క్రూయిజర్ డిజైన్‌ను కలిగి ఉన్న ఈ బైక్‌లో స్పెషల్... హెూండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా చాలా కాలం వేచి ఉన్న తర్వాత భారతదేశంలో రెబెల్ 500ను విడుదల చేసింది. ఈ బైక్ ధరను రూ.5.12 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించారు. గురుగ్రామ్, ముంబై, బెంగళూరులోని ఎంపిక చేసిన బిగ్‌వింగ్ టాప్‌లైన్ డీలర్‌షిప్‌లలో బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. డెలివరీలు జూన్ 2025లో ప్రారంభమవుతాయి. ఇది హెూండా నుండి వచ్చిన ప్రీమియం క్రూయిజర్ బైక్. భారతదేశంలో ఈ బైక్ రాయల్ ఎన్‌ఫీల్డ్ షాట్‌గన్ 650, సూపర్ మీటియర్ 650, కవాసకి ఎలిమినేటర్ 500 లతో పోటీ పడనుంది. రెబెల్ 500 ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందింది. హెూండా తన ప్రీమియం మోటార్‌సైకిల్ పోర్ట్‌ఫోలియో విస్తరణలో భాగంగా భారతదేశంలో మొదటిసారిగా ప్రారంభించబడింది. బ్లాక్-అవుట్ స్టైలింగ్‌తో కూడిన ప్రత్యేక రెట్రో క్రూయిజర్ డిజైన్‌ను కలిగి ఉన్న ఈ బైక్‌లో స్లిమ్ రేర్ ఫ్యూయల్ ట్యాంక్, రౌండ్ హెడ్‌ల్యాంప్, 690 తక్కువ సీటు ఎత్తు ఉన్నాయి. ఇది రైడింగ్‌ను సులభతరం చేస్తుంది. ఇది ఒకే స్టాండర్డ్ వేరియంట్,మ్యాట్ గన్‌పౌడర్ బ్లాక్ మెటాలిక్ రంగులో లభిస్తుంది.

**ఈ బైక్ ఇంజిన్ చాలా శక్తివంతమైనది:**

రెబెల్ 500 471 లిక్విడ్-కూల్డ్ ప్యారలల్ ట్విన్-సిలిండర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 8,500 వద్ద 34 6,000 వద్ద 43.3 టార్క్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ఇంజిన్ 6-స్పీడ్ గేర్‌బాక్స్‌కి జత చేయబడింది. ఇది బలమైన తక్కువ-మిగిలిన టార్క్, రెవ్ రేంజ్ అంతటా మృదువైన డెలివరీ కోసం ట్యూన్ చేయబడింది. మోడ ఎగ్జాస్ట్ ఎగ్జాస్ట్ నోట్ తో క్రూయిజర్ ఆకర్షణను పెంచుతుంది.



**బైక్‌లో అద్భుతమైన ఫీచర్లు:**

ట్యూబులర్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించబడిన రెబెల్ 500లో టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు, ట్విన్ రియర్ షోవా షాక్ అబ్జార్బర్‌లు ఉన్నాయి. బ్రేకింగ్ కోసం 296 ముందు, 240 %ఎ% వెనుక డిస్క్ బ్రేక్ సెటప్ ఉంది. దీనికి డ్యూయల్-ఛానల్ మద్దతు కూడా ఉంది. దీనికి 16-అంగుళాల రిమ్‌లతో క్రూయిజర్ డన్‌లప్ టైర్లు లభిస్తాయి. ఇది రైడర్ సమాచారం కోసం డిస్ప్లే కూడా కలిగి ఉంది.

**ఎంపిక చేసిన నగరాల్లో బైక్‌లను కొనుగోలు:**

రెబెల్ 500 ప్రతి హెూండా షోరూమ్‌లోనూ అందుబాటులో ఉండదు. ఇది గురుగ్రామ్, ముంబై, బెంగళూరులోని బిగ్‌వింగ్ టాప్‌లైన్ డీలర్‌షిప్ ద్వారా విక్రయించబడుతుంది. బుకింగ్‌ను హెూండా బిగ్‌వింగ్ షోరూమ్‌లలో లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో చేయవచ్చు. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తనకంటూ ఒక ముద్ర వేయడానికి చేసిన ప్రయత్నం రెబెల్ 500.

# ఆ టాటా స్టాక్‌తో కష్టాలకు టాటా.. ఐదేళ్లల్లో నమ్మలేని రాబడి




ఇటీవల కాలంలో ప్రజల్లో పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్టాక్ మార్కెట్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా యువత చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కాకుండా వివిధ కంపెనీల స్టాక్స్ కొనుగోలు చేస్తూ రిస్క్ అయినా సరే పెట్టుబడులకు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ ప్రముఖ కంపెనీ టాటాకు సంబంధించిన స్టాక్‌లు మంచి రాబడినిచ్చాయి. టాటా టెలి సర్వీసెస్ మహారాష్ట్ర (టీటీఎంఎల్) మరోసారి మార్కెట్ దృష్టిని ఆకర్షించింది. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో దాని స్టాక్ మంచి రాబడినిచ్చింది. గత ఐదు సంవత్సరాలుగా పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించడంలో పేరు పొందిన టీటీఎంఎల్ గత రెండు సెషన్లలో ఏకంగా 30 శాతం రాబడిని ఇచ్చింది. ముఖ్యంగా ఈ మల్టీబ్యాగర్ స్టాక్ తన అప్పర్ బ్రెండ్‌ను కొనసాగించింది. శుక్రవారం కూడా ఈ ఎన్ఎస్ఈలో 2 శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. ముఖ్యంగా మార్కెట్ సెంటిమెంట్ బాగా ఉండటంతో టీటీఎంఎల్ షేర్లు బాగా పెరిగాయి. నిఫ్టీ 204 పాయింట్లు తగ్గి 24,610 వద్ద ముగిసింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు కూడా ఈ స్టాక్ కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. మార్చి 2025తో ముగిసిన త్రైమాసికంలో ఎఫ్ఐఐలు టాటా టెలిసర్వీసెస్ మహారాష్ట్రలో తమ వాటాను 2.5 శాతానికి పెంచుకున్నారు. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఇప్పుడు రూ.15,000 కోట్లను అధిగమించింది. ఇటీవల 150 బిలియన్ల టాటా గ్రూప్‌నకు సంబంధించిన హెూల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ లిమిటెడ్, నష్టాల్లో ఉన్న దాని టెలికాం అనుబంధ సంస్థ టాటా టెలిసర్వీసెస్ లిమిటెడ్ (టీటీఎస్ఎల్)కి కొత్త మూలధనాన్ని చొప్పించవచ్చని నివేదికలు వెలువడిన. దీంతో పెట్టుబడిదారులు టీటీఎంఎల్ స్టాక్స్‌ను కొనుగోలుకు ముందుకు వచ్చారు. గత ఐదు సంవత్సరాలలో టాటా టెలిసర్వీసెస్ మహారాష్ట్ర పెట్టుబడిదారులకు 2,900 శాతం రాబడిని అందించింది. గత ఆరు నెలల్లో ఈ స్టాక్ 15 శాతం లాభపడింది. ఐదు సంవత్సరాల క్రితం ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారుడు ఇప్పుడు వారి పెట్టుబడి విలువ రూ. 2,981,132గా మారింది. ఐదు సంవత్సరాల క్రితం ఈ స్టాక్ విలువ కేవలం రూ. 2.65గా ఉండేది. ఇప్పుడు అది రూ. 79.45కి పెరిగింది. టీటీఎంఎల్ స్టాక్ 5-రోజుల, 10-రోజుల, 20-రోజుల, 30-రోజుల, 50-రోజుల, 100-రోజుల, 150-రోజుల, 200-రోజుల సింపుల్ మూవింగ్ యావరేజ్‌ల కంటే ఎక్కువగా ట్రేడవుతోందని నిపుణులు చెబుతున్నారు.

# చౌకైన రీఛార్జ్‌తో 160 రోజుల వ్యాలిడిటీ.. బెనిఫిట్స్ ఇవే!

ఈ ప్లాన్ ముఖ్యంగా విద్యార్థులకు, ఆన్‌లైన్ తరగతులు తీసుకునేవారికి, ప్లాట్‌ఫామ్‌లను చూసేవారికి, ఎక్కువ డేటాను ఉపయోగించే వారికి ఉపయోగకరంగా ఉంటుంది. మీరు కూడా దీర్ఘకాల చెల్లుబాటుతో చౌకైన రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఖచ్చితంగా

**దీంతో :** అనేక టెలికాం కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌లను ఖరీదైనవిగా చేస్తుండగా, ప్రభుత్వ టెలికాం సంస్థ తన కస్టమర్లకు ఉపశమనం కలిగించే వార్తను అందించింది. రెండు కొత్త, సరసమైన లాంగ్ వాలిడిటీ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఇవి ప్రతి నెలా రీఛార్జ్ చేయకూడదనుకునే వారికి ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటాయి.

947 ప్లాన్: 160 రోజుల చెల్లుబాటు, రోజుకు 2% డేటా

అత్యంత ప్రత్యేకమైన, సరసమైన ప్లాన్ రూ.947. ఇది గతంలో రూ.997గా ఉండేది. కంపెనీ ఇప్పుడు దానిని రూ.50 తగ్గించింది. ఈ ప్లాన్ దీర్ఘకాలిక చెల్లుబాటు, ప్రతిరోజూ మంచి డేటాతో వస్తుంది.

**ఈ ప్లాన్‌లో ఈ ప్రయోజనాలు:**

160 రోజుల చెల్లుబాటు
రోజుకు 2% హై-స్పీడ్ డేటా (మొత్తం 320 )
అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాలింగ్
రోజుకు 100 ఉచితం

ఇంటర్నెట్, కాలింగ్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించే, మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేయకుండా ఉండాలనుకునే వారికి ఈ ప్లాన్ ప్రత్యేకమైనది.

569 ప్లాన్: రోజుకు 3% డేటా 84 రోజులు

తక్కువ ధరకే ఎక్కువ డేటా కావాలనుకుంటే, రూ.569 ప్లాన్ మీకు మంచిది. గతంలో ఈ ప్లాన్ రూ.599కి వచ్చేది. కానీ ఇప్పుడు దానిని రూ.30 తగ్గించింది.

**ఈ పథకంలో అనేక ప్రయోజనాలు:**

84 రోజుల చెల్లుబాటు
రోజుకు 3% హై-స్పీడ్ డేటా (మొత్తం 25 )
అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాలింగ్
రోజుకు 100 ఉచితం

ఈ ప్లాన్ ముఖ్యంగా విద్యార్థులకు, ఆన్‌లైన్ తరగతులు తీసుకునేవారికి, ప్లాట్‌ఫామ్‌లను చూసేవారికి, ఎక్కువ డేటాను ఉపయోగించే వారికి ఉపయోగకరంగా ఉంటుంది. మీరు కూడా దీర్ఘకాల చెల్లుబాటుతో చౌకైన రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఖచ్చితంగా ఈ కొత్త ప్లాన్‌లను ప్రయత్నించండి. ఇది డబ్బు ఆదా చేయడమే కాకుండా ప్రతి నెలా రీఛార్జ్ చేయడంలో ఇబ్బంది ఉండదు.




# కేవలం రూ.1,199కే దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్.. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోండిలా..



కంపెనీ ప్రయాణీకులకు ప్రీపెయిడ్ బ్యాగేజీపై 40% వరకు తగ్గింపు, సీటు ఎంపికపై 20% తగ్గింపు పొందే అవకాశాన్ని కూడా కల్పించింది. క్రెడిట్ కార్డ్ వినియోగదారులు కంపెనీ అధికారిక వెబ్‌సైట్ నుండి లేదా యాప్ ద్వారా బుక్ చేసుకుంటే.. ఎయిర్ ఇండియా తన వేసవి ఆఫర్‌ను ప్రకటించింది. శుక్రవారం ఒక పత్రికా ప్రకటన ద్వారా ఈ అమ్మకం గురించి కంపెనీ సమాచారం ఇచ్చింది. అమ్మకం సమయంలో దేశీయ, దేశీయ విమానాలపై కంపెనీ భారీ తగ్గింపులను అందిస్తోంది. కంపెనీ ప్రకారం, ప్రమోషనల్ సేల్స్ సమయంలో దేశీయ మార్గాల్లో వన్-వే విమానానికి కేవలం రూ. 1199 కు బుకింగ్ చేసుకోవచ్చు. అంతర్జాతీయ రౌండ్ ట్రిప్ కోసం బుకింగ్ రూ. 11,969 నుండి ప్రారంభమవుతుంది. ఈ ఎయిర్ ఇండియా సేల్ పరిమిత కాలం మాత్రమే. మే 25న రాత్రి 11.59 గంటలకు ముగుస్తుంది. గత 24 గంటల్లో ఎయిర్ ఇండియా వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా మాత్రమే బుకింగ్‌లు చేసుకోవచ్చు. చాలా గమ్యస్థానాలకు ప్రయాణ తేదీలను సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. అలాగే , కెనడా, యూరప్, ఆస్ట్రేలియాతో సహా ఎంపిక చేసిన సుదూర అంతర్జాతీయ మార్గాలకు బుకింగ్‌లు డిసెంబర్ 10 వరకు చేయవచ్చు. ఎయిర్ ఇండియా వినియోగదారులకు ప్రత్యేక ప్రయోజనాన్ని అందించింది. ఎయిర్ ఇండియా వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ నుండి వినియోగదారు నేరుగా బుకింగ్ చేసుకుంటే, సౌలభ్య రుసుము ఉండదు. అలాగే అదనపు పొదుపులు కూడా ఉండవు. దీని కోసం వినియోగదారులు కోడ్‌ని ఉపయోగించి రూ.3000 వరకు తగ్గింపు పొందవచ్చు. లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించడం ద్వారా రూ.2,500 వరకు అదనపు తగ్గింపు పొందవచ్చు. దీని కోసం , చీఫ్రూ కోడ్‌లను ఉపయోగించవచ్చు. ఇది మాత్రమే కాకుండా, కంపెనీ ప్రయాణీకులకు ప్రీపెయిడ్ బ్యాగేజీపై 40% వరకు తగ్గింపు, సీటు ఎంపికపై 20% తగ్గింపు పొందే అవకాశాన్ని కూడా కల్పించింది. క్రెడిట్ కార్డ్ వినియోగదారులు కంపెనీ అధికారిక వెబ్‌సైట్ నుండి లేదా యాప్ ద్వారా బుక్ చేసుకుంటే రూ. 500 నుండి రూ. 8000 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని పొందవచ్చు. ఇది ప్రయాణ తరగతి, గమ్యస్థానంపై ఆధారపడి ఉంటుంది. అమ్మకానికి ఉన్న సీట్లు పరిమితం అని గుర్తుంచుకోండి. ఆఫర్ మొదట వచ్చిన వారికి ముందుగా అందించబడింది. అలాగే ఎంపిక చేసిన దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో ఈ అమ్మకం వర్తిస్తుంది.

# ఆర్బీఐ ఈ బ్యాంకు పేరు మార్చింది.. మీ చెక్, పాస్‌బుక్‌లను మార్చాలా?




కస్టమర్ల మనస్సులో ఉన్న అతి పెద్ద ప్రశ్న ఏమిటంటే వారి పాత చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు ఇప్పుడు చెల్లుతాయా? లేదా అని. పాత చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు ఇప్పటికీ చెల్లుబాటులో ఉంటాయని బ్యాంక్ స్పష్టం చేసింది. అయితే కస్టమర్ ప్రస్తుత బ్యాంకింగ్ పత్రాలు.. నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఇటీవల తన పేరును ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌గా మార్చుకుంది. దీనితో పాటు, బ్యాంకు రిజిస్టర్డ్ కార్యాలయం కూడా ఇప్పుడు అస్సాంలోని గౌహతి నుండి కర్ణాటకలోని బెంగళూరుకు మారింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం పొందిన తర్వాత ఈ మార్పు అమలు చేసింది. బ్యాంక్ కొత్త పేరు ఇప్పుడు ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్. అలాగే దాని రిజిస్టర్డ్ కార్యాలయం బెంగళూరులో ఉంటుంది. దేశవ్యాప్తంగా తన పరిధిని, సేవలను మరింత బలోపేతం చేసుకునేందుకు బ్యాంక్ వ్యూహంలో ఈ మార్పు భాగం. అయితే, కస్టమర్లకు అందించే సేవలలో ఎటువంటి తగ్గింపు ఉండదని బ్యాంక్ హామీ ఇచ్చింది. ఈశాన్య భారతదేశంలోని దాని శాఖలు మునుపటిలా పనిచేస్తూనే ఉంటాయి.

**పాత చెక్ బుక్, పాస్ బుక్ ఏమవుతుంది?**

కస్టమర్ల మనస్సులో ఉన్న అతి పెద్ద ప్రశ్న ఏమిటంటే వారి పాత చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు ఇప్పుడు చెల్లుతాయా? లేదా అని. పాత చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు ఇప్పటికీ చెల్లుబాటులో ఉంటాయని బ్యాంక్ స్పష్టం చేసింది. అయితే కస్టమర్ ప్రస్తుత బ్యాంకింగ్ పత్రాలు, సేవలు ప్రభావితం కావు. కొత్త పేరు, చిరునామాతో చెక్ పుస్తకాలు, పాస్‌బుక్‌ల కోసం క్రమంగా దరఖాస్తు చేసుకోవాలని వినియోగదారులకు సూచించింది. కొత్త పత్రాల కోసం కస్టమర్లు తమ సమీప శాఖను సంప్రదించాలని కూడా బ్యాంక్ తెలిపింది. దీనికి ఎటువంటి అదనపు ఛార్జీలు ఉండవని బ్యాంకు తెలిపింది.


**కస్టమర్లకు సలహా..**

కస్టమర్లు తమ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన పత్రాలు, ఇతర సమాచారాన్ని అప్‌డేట్ చేయాలని బ్యాంక్ అభ్యర్థించింది. ఒక కస్టమర్ ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఉపయోగిస్తే, అతను ఆన్‌లైన్ పోర్టల్‌లో కొత్త పేరు, చిరునామాతో అప్‌డేట్ చేసిన సమాచారాన్ని పొందుతారు. కస్టమర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలంటే కొత్త పత్రాలను సకాలంలో పొందాలని బ్యాంక్ తెలిపింది.

**పేరు ఎందుకు మార్చారు?**

పేరు, చిరునామాను మార్చాలనే నిర్ణయం బ్యాంకు తన బ్రాండ్‌ను విస్తరించడానికి, బలోపేతం చేయడానికి తీసుకున్న వ్యూహంలో భాగం. ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇప్పుడు దేశవ్యాప్తంగా తన సేవలను మరింత మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి ఈ చర్య తీసుకుంది. నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇకపై ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా పిలువబడుతుంది. భవిష్యత్తులో ఎలాంటి అసౌకర్యాన్ని నివారించడానికి కొత్త పత్రాలను పొందడానికి కస్టమర్లు తమ శాఖను సంప్రదించాలని సూచించారు. కస్టమర్ సౌలభ్యం, మరియు మెరుగైన సేవల కోసం ఈ మార్పు చేసినట్లు బ్యాంక్ హామీ ఇచ్చింది.

# మ్యూచువల్ ఫండ్ సిప్‌లో ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లించకపోతే సిబిల్ తగ్గుతుందా?



మీరు సిప్‌ని ఎంచుకుంటే, మీరు రుణం కోసం వాయిదాలు చెల్లించినట్లే, మీరు సిప్ వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించాలి. బ్యాంకు రుణ వాయిదాలు చెల్లించనందుకు జరిమానాలు విధిస్తారు. మీ క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. మీరు మ్యూచువల్ ఫండ్ సిప్‌ల..

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునేవారు చాలా మంది వ్యక్తులు %ూ% మార్గాన్ని ఎంచుకుంటారు. క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలో ప్రజలు ప్రతి నెలా క్రమం తప్పకుండా స్థిర వాయిదాలను ఆర్‌డీ రూపంలో చెల్లించవచ్చు. చాలా మ్యూచువల్ ఫండ్‌లు దీర్ఘకాలికంగా సంవత్సరానికి చెల్లిస్తాయి. 10 నుండి 20 శాతం లాభం పొందవచ్చు. నేరుగా స్టాక్‌లో ఇన్వెస్ట్ చేయడం చాలా మందికి రిస్క్ అనిపించవచ్చు. అందువలన మ్యూచువల్ ఫండ్ చాలా ప్రజాదరణ పొందింది. మీ వద్ద ఏకమొత్తంలో డబ్బు లేకపోతే సిప్ ద్వారా పెట్టుబడి పెట్టడం మరింత సులభం.

**క్రెడిట్ స్కోర్ తగ్గుతుందా?**

మీరు సిప్‌ని ఎంచుకుంటే, మీరు రుణం కోసం వాయిదాలు చెల్లించినట్లే, మీరు సిప్ వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించాలి. బ్యాంకు రుణ వాయిదాలు చెల్లించనందుకు జరిమానాలు విధిస్తారు. మీ క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. మీరు మ్యూచువల్ ఫండ్ సిప్‌లో వాయిదాలు చెల్లించడంలో విఫలమైతే మీరు అదే విధంగా జరిమానా విధించబడతారా? క్రెడిట్ స్కోర్ తగ్గుతుందా సిప్‌లో ఒకటి లేదా రెండు వాయిదాలు చెల్లించకపోతే ఇబ్బంది లేదు. జరిమానా విధించరు. అయితే, మీరు వరుసగా మూడు వాయిదాలు చెల్లించడంలో విఫలమైతే, మీ సిప్ రద్దు చేయవచ్చు. సిప్ వాయిదాలను చెల్లించడంలో వైఫల్యం కొన్ని ఇతర అర్థంకులకు దారితీయవచ్చు. మీ పెట్టుబడిపై రాబడి తక్కువగా ఉండవచ్చు. మీ ఆర్థిక క్రమశిక్షణ సడలించవచ్చు. ఈ చిన్న చిన్న సమస్యలు కాకుండా సిప్ ఇన్‌స్టాల్‌మెంట్‌ను కోల్పోతున్నందుకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వరుసగా మూడు వాయిదాలు చెల్లించకుండా జాగ్రత్త వహించండి. వీలైనంత వరకు ప్రతి నెలా సాధారణ వాయిదాలు చెల్లించండి. స్వయంచాలక చెల్లింపు కోసం సిప్‌ని సెటప్ చేయండి. చెల్లింపు రోజున బ్యాంకులో తగినన్ని నిధులు ఉన్నాయని నిర్ధారించుకోండి. దీర్ఘకాలిక పెట్టుబడికి మ్యూచువల్ ఫండ్ సిప్ ఉత్తమమైనది. అందువల్ల, మీరు ఆర్థిక క్రమశిక్షణను సాధించడం అత్యవసరం.

## కొనుగోలుదారులకు భారీ రిలీఫ్ ఇచ్చిన పసిడి ధర..! హైదరాబాద్‌లో తులం ఎంత పలుకుతుందంటే..?



పుత్తడి ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. మంగళవారం ధరలు తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రూ.800 తగ్గి పది గ్రాములకు రూ.98,500 పలుకుతున్నది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ సైతం ధ్రువీకరించింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.800 తగ్గడంతో తులానికి రూ.98వేలు పలుకుతుందని పేర్కొంది. అదే సమయంలో వెండి ధరలు సైతం భారీగానే పడిపోయాయి. రూ.1,370 తగ్గి.. కిలోకు రూ.99వేలు పలుకుతున్నది. వెండి సోమవారం కిలోకు రూ.లక్షపైగానే ట్రేడ్ అయ్యింది. యుఎస్, బ్రస్సెల్స్ మధ్య వాణిజ్య చర్చలు ధరలపై ప్రభావం చూపాయి. మరో వైపు ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 45.03 తగ్గి ఔన్సుకు 3,296.92 చేరాయి. అమెరికాతో వాణిజ్య చర్చలను వేగవంతం చేయాలని బ్రస్సెల్స్ ఒత్తిడి చేస్తుండడంతో విలువైన లోహానికి డిమాండ్ స్వల్పంగా తగ్గిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలు, ద్రవ్యోల్బణం ఆందోళనల మధ్య పెట్టుబడిదారులు యూఎస్ డ్యూరబుల్ గూడ్స్ ఆర్డర్ అండ్ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ డేటాపై దృష్టి సారించారని.. డేటాలోని గణాంకాలు ఆర్థిక దృక్పథం గురించి మరింత సమాచారం తెలుస్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల పసిడి రూ.89,950 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.98,130 పలుకుతున్నది. కిలో వెండి రూ.1.11లక్షలుగా ఉన్నది. ఇక ప్లాటినం తులం ధర రూ.29,930 వద్ద కొనసాగుతున్నది.

## వోల్వో కార్ల కంపెనీలో 3000 మంది ఉద్యోగుల తొలగింపు




స్వీడెన్‌కు చెందిన వోల్వో కార్ల కంపెనీ సుమారు మూడు వేల మంది ఉద్యోగులను తొలగించనున్నది. ఖర్చులను తగ్గించే ఉద్దేశంతో ఆ కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. వాణిజ్య ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చిత వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొన్నది. స్వీడెన్‌లో ఉన్న సుమారు 1200 మంది వర్కర్లను తొలగించనున్నారు. ఇక ఆ దేశంలోనే పనిచేస్తున్న మరో వెయ్యి మంది కన్సల్టెంట్లను కూడా తొలగించేందుకు ఆ కంపెనీ నిర్ణయించింది. ఇక మిగితా జాబ్‌లన్నీ ఇతర దేశాల్లో ఊడనున్నాయి. ఎక్కువ శాతం ఆఫీసు పొజిషన్లలో ఉన్నవారిని తొలగిస్తారు. తాము ప్రకటించిన నిర్ణయాలు కష్టమైనవని, కానీ బలమైన నిర్మాణంచేపట్టేందుకు అవే కీలకమైన అడుగులు అని వోల్వో కార్ల కంపెనీ సీఈవో హకన్ సామ్యుల్సన్ తెలిపారు. ఆటోమోటివ్ పరిశ్రమ సవాళ్లను ఎదుర్కొంటున్నదని, నగదు రాకను పెంచాలని, అదే విధంగా ఖర్చులను తగ్గించాలన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 625 పాయింట్లు డౌన్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో మిశ్రమ ఫలితాలతో పాటు కీలక రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఫలితంగా మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,038.20 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకుంది. కొద్దిసేపటికి కోలుకోగా.. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. అమ్మకాల ఒత్తిడితో ఒడిదుడుకులను ఎదుర్కొన్నది. ఇంట్రాడేలో 82,410.52 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. కనిష్టంగా 81,121.70 పాయింట్లకు తగ్గింది. చివరకు 624.82 పాయింట్లు పతనమై.. 81,551.63 వద్ద కొనసాగుతున్నది. నిఫ్టీ 174.95 పాయింట్లు పతనమై.. 24,826.20 వద్ద స్థిరపడింది. దాదాపు 1893 షేర్లు లాభపడగా.. 1898 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో జియో ఫైనాన్షియల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే, భారత్ ఎలక్ట్రిక్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, ఎస్‌బీఐ లైఫ్, బజాజ్ ఆటో, ఏషియన్ పెయింట్స్ లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, జేఎస్‌డబ్ల్యూ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, గ్రాసిమ్, ఎన్‌టీపీసీ, ఎంఅండ్‌ఎం, హెచ్‌సీఎల్ టెక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టీసీఎస్, ఐసీఐసీఐ, రిలయన్స్, ఎక్స్‌టర్నల్, విప్రో తదితర షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా.. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 0.9 శాతం పతనమైంది. ఆటో, నిఫ్టీ ఐటీ 0.7 శాతం మేరకు పతనమయ్యాయి. ఆయిల్-గ్యాస్ సూచీలు 0.6 శాతం పడిపోగా.. మెటల్ 0.5 శాతం తగ్గగా.. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ 0.25శాతం పెరిగాయి.

## ఈ ఏడాది 5 వేల నియామకాలు గుడ్‌న్యూస్ చెప్పిన ఇ-కామర్స్ దిగ్గజం




ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి ప్రపంచ వ్యాప్తంగా కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. అయితే, వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ మాత్రం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది వేల సంఖ్యలో నియామకాలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది 5 వేల మందిని నియమించుకోనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని తాజాగా కంపెనీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్లిప్‌కార్ట్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సీమా నాయర్ ఈ నియామక ప్రణాళికలను ప్రకటించారు. క్విక్ కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధ రంగాల్లో విస్తరణపై దృష్టి సారించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే 'మినిట్స్' పేరిట క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న ఫ్లిప్‌కార్ట్ తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. వినియోగదారులకు వేగవంతమైన డెలివరీ సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. యూపీఐ (%ఖూ×%) పేమెంట్స్ జారీచేయడం సూపర్.మనీ (%ాబూూవకి.ఎతీవవ%) పేరుతో తీసుకొచ్చిన అప్లికేషన్‌పై దృష్టి సారించింది. ఈ విభాగాల్లో డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నూతన నియామకాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## లక్ష రూపాయల్లో లక్షణమైన ఈవీ బైక్స్.. ది బెస్ట్ బైక్స్ ఇవే..!



ఏప్రిల్ 2025లో రిటైల్ గణాంకాల ఆధారంగా 58 శాతం వాటాతో ఈవీ మార్కెట్‌లో ద్విచక్ర వాహనాలు హల్‌చల్ చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, వాణిజ్య వాహనాలతో సహా మొత్తం ఈవీ విభాగం సంవత్సరానికి 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగం మొదటిసారిగా 1 మిలియన్ అమ్మకాలను సాధించింది. అలాగే సంవత్సరానికి 21 శాతం బలమైన వృద్ధిని చూసింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. కానీ మార్కెట్లో ఆల్-ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి. వీటిలో లక్ష రూపాయల లోపు అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లపై ఓ లుక్కేద్దాం.

**రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1**

రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1 మోటర్ బైక్ ధర రూ. 90,000గా ఉంటుంది. రివోల్ట్ మోటార్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా ఉంది. ఈ కంపెనీ ఐదు ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను అందిస్తుంది. రివోల్ట్ ఆర్‌వీ1, రివోల్ట్ ఆర్‌వీ1ం, రివోల్ట్ బ్లేజ్‌ఎక్స్, రివోల్ట్ ఆర్‌వీ400 బీఆర్‌జెడ్, రివోల్ట్ ఆర్‌వీ400. రివోల్ట్ మోటార్స్ లైనప్‌లో అత్యంత సరసమైన వాహనం అయిన రివోల్ట్ ఆర్‌వీ1 నిలుస్తుంది. ఈ బైక్ 2.2 కేడబ్ల్యూహెచ్ లిథియం-అయాన్ బ్యాటరీ సామర్థ్యంతో 2.8 కేడబ్ల్యూహెచ్ మోటారును కలిగి ఉంది. ఆర్‌వీ 12 గంటల 15 నిమిషాల్లో 0-80 శాతం ఛార్జ్ అవుతుంది. అలాగే ఓ సారి ఛార్జ్ చేస్తే 100 కి.మీ.రేంజ్ ఇస్తుంది. ఈ కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, బ్యాటరీపై 5 సంవత్సరాలు లేదా 75,000 కి.మీ.ల వారంటీని అందిస్తోంది. అలాగే ఛార్జర్‌పై 2 సంవత్సరాల వారెంటీ అందిస్తుంది.

**ఒబెన్ రోర్ ఈజెడ్**

ఒబెన్ రోర్ ఈజెడ్ ఈవీ బైక్ ధర రూ. 90,000గా ఉంది. ఒబెన్ రోర్ ఈజెడ్ బైక్ 2.6 కేడబ్ల్యూహెచ్ 3.4 కేడబ్ల్యూహెచ్, 4.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్స్ వస్తుంది. 2.6 కేడబ్ల్యూహెచ్ మోడల్ ధర రూ. 90,000. ఈ బైక్ 52 (ఎన్ఎం టార్క్)తో 7.5 కేడబ్ల్యూహెచ్ (10 %ఎప్లుూ%) అవుట్‌పుట్‌తో వస్తుంది. ఈబైక్ 95 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. కేవలం 3.3 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైకును ఓ సారి ఛార్జ్ చేస్తే 110 కి.మీ పరిధిని అందిస్తుంది. ఈ బైకును 2 గంటల్లో 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్కు 8 సంవత్సరాలు లేదా 80,000 కి.మీ క్వాన్-లీడింగ్ బ్యాటరీ వారంటీ ఉంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్

**ఓలా రోడ్‌స్టర్ ఎక్స్**

ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ ఈవీ బైక్ ధర రూ. 99,999గా ఉంది. ఈ బైక్ మూడు బ్యాటరీ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. 2.5 కేడబ్ల్యూహెచ్, 3.5 కేడబ్ల్యూహెచ్, 4.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎంపికల్లో ఈ బైకును కొనుగోలు చేయవచ్చు. 2.5 కేడబ్ల్యూహెచ్ వెర్షన్ ఓ సారి ఛార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ అందిస్తుంది. అలాగే ఈ బైక్ 7 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని అందుకుంటుంది. ఛార్జింగ్ విషయానికి వస్తే ఈ బైక్ 6.2 గంటల్లో 0 %-% 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్ కేవలం 3.4 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఓలా ఎలక్ట్రిక్ ఈ బైకుకు 3 సంవత్సరాలు లేదా 50,000 కి.మీ బ్యాటరీ వారంటీని అందిస్తోంది.

**ప్యూర్ ఈవీ ఎకో డ్రైఫ్ట్ జెడ్**

ప్యూర్ ఈవీ ఎకో డ్రైఫ్ట్ జెడ్ ధర రూ. 99,999 నుంచి ప్రారంభం అవుతుంది. ఎకో డ్రైఫ్ట్ 3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో 3 కేడబ్ల్యూ (4 బీహెచ్‌పీ) గరిష్ఠ అవుట్‌పుట్, 2 కేడబ్ల్యూ (2.6 బీహెచ్‌పీ) అవుట్‌పుట్‌తో పని చేస్తుంది. ప్యూర్ ఈవీ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ గరిష్ఠంగా 80 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. ఈ బైక్ 5 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్లు, 10 సెకన్లలో 0 %-% 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్ 3 గంటల్లో 20 %-% 80 శాతం, 6 గంటల్లో 0 %-% 100 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్‌లో మూడు రైడ్ మోడ్‌లు ఉంటాయి.

## కొత్తగా ఉద్యోగం వచ్చిందా? ఆ పని వెంటనే చేయమంటున్న నిపుణులు



కొత్తగా ఉద్యోగం పొందిన వారు కచ్చితంగా ఆర్థిక ప్రణాళిక రచించుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీ కారణంగా ఫోన్‌లోనే పెట్టుబడి యాప్‌లతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల పెరుగుదల కారణంగా చాలా సులభంగా పెట్టుబడి రుణం తీసుకోవచ్చని చెబుతున్నారు. అయితే ఈ పెట్టుబడి అనేది బీమా పాలసీల్లో పెడితే మంచి లాభాలు ఉంటాయని సూచిస్తున్నారు. జీవిత బీమా లేదా ఆరోగ్య బీమా వంటి పథకాల్లో పెట్టుబడి పెడితే మంచి ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. ఈ పెట్టుబడులు పన్ను నిర్వహణ విషయంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటున్నారు.

**ముందుగానే ప్రారంభించడం**

కెరీర్ తొలి సంవత్సరాలు పెట్టుబడులకు కీలకమైనవిగా ఉంటాయి. ఈ సమయంలోనే సరైన ఆర్థిక అలవాట్లను పెంపొందించుకుంటే జీవితాంతం ప్రయోజనాలను అందిస్తాయి. ఆకస్మిక వైద్య అత్యవసర పరిస్థితులు, ఉద్యోగ నష్టం లేదా ప్రమాదాల వల్ల కలిగే ఆర్థిక ఇబ్బందుల నుంచి మంచి బీమా పథకం రక్షణ కల్పిస్తుంది. ఇంటిని కొనడం, వ్యాపారాన్ని ప్రారంభించడం లేదా ముందస్తు పదవీ విరమణ కోసం ప్రణాళిక వంటి ప్రధాన జీవిత లక్ష్యాలను సాధించడానికి పునాది వేస్తుంది. ముఖ్యంగా ప్రతి నెలా రూ.5,000 పెట్టుబడి పెట్టడం వల్ల పదవీ విరమణ సమయంలో 35 ఏళ్ల వ్యక్తి కంటే రెండింతలు ఎక్కువ సంపదను పొందవచ్చు.

**రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం**

భారతదేశంలో బీమాను తరచుగా తప్పుగా అర్థం చేసుకుంటారు. అందువల్ల బీమా విషయంలో ఎవరూ సరైన నిర్ణయం తీసుకోరు. అయితే బీమా పథకం అనేది ఆర్థిక రక్షణకు ముఖ్యమైన మార్గం. ముఖ్యంగా ప్రతి ఉద్యోగికి ఆరోగ్య బీమా చాలా కీలకం. కంపెనీ ఇచ్చే ఆరోగ్య బీమాపై మాత్రమే ఆధారపడకుండా వ్యక్తిగతంగా కూడా ఆరోగ్య బీమా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇలా చేస్తే ఉద్యోగ మార్పులతో సంబంధం లేకుండా నిరంతర కవరేజీని పొందవచ్చని పేర్కొంటున్నారు. అలాగే టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కూడా తీసుకోవాలని చెబుతున్నారు.

**పెట్టుబడులను ప్లాన్ చేయడం**

పెట్టుబడులు ఉన్నత లక్ష్యాలతో ఉద్దేశపూర్వకంగా చేస్తే మంచి ఫలితాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. బీమా పథకాలు అంటే కేవలం పన్నులు ఆదా చేయడానికి మీరు వేసేవి కావు. ప్రతి యువకుడు ఆర్థిక లక్ష్యాలను మ్యాప్ చేయడం ద్వారా బీమా పాలసీలను ప్రారంభించాలని చెబుతున్నారు. అత్యవసర నిధిని నిర్మించడం వంటి స్వల్పకాలిక, వాహనం లేదా ఇంటిని కొనుగోలు చేయడం వంటి మధ్యకాలిక లేదా పదవీ విరమణ వంటి దీర్ఘకాలిక. లక్ష్యాలను నిర్వచించిన తర్వాత సరైన పెట్టుబడి సాధనాలను ఎంచుకోవడం చాలా సులభం అవుతుంది. బీమాతో పాటు పీపీఎఫ్, ఎస్ఐపీ, స్టాక్ మార్కెట్, యూలిప్ వంటి స్కీమ్స్ పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు.

## అధిక రాబడి కోసం చూస్తున్నారా? పోస్టాఫీసులు అద్భుతమైన స్కీమ్స్!





పోస్టాఫీసులో రకరకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. మంచి రాబడి పొందేందుకు, మీ డబ్బుకు ఎలాంటి రిస్క్ లేకుండా ఉండేందుకు పోస్టాఫీసులు అద్భుతమైన పథకాలు ఉన్నాయి. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే మంచి వడ్డీ రేటు వస్తుంది. అంతేకాదు పన్ను మినహాయింపు సదుపాయం కూడా ఉంటుంది.. పోస్టల్ సేవింగ్స్ ఖాతా: ఈ పథకం కనీసం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. వడ్డీ రేటు సంవత్సరానికి 4 శాతం. ఇది బ్యాంకు ఖాతా లాగా పనిచేస్తుంది. అలాగే తక్కువ వడ్డీ రిస్క్‌తో సురక్షితమైన పొదుపు ఎంపిక. ఒక వ్యక్తికి ఒకసారి మాత్రమే ఖాతా తెరవడానికి అనుమతి ఉంది. మన వరుసగా మూడు సంవత్సరాలు చెల్లించకపోతే, ఖాతా రద్దు అవుతుంది. సంబంధిత పత్రాలను సమర్పించడం ద్వారా మీరు మీ ఖాతాను కూడా పునరుద్ధరించవచ్చు.

పోస్టల్ సేవింగ్స్ ఖాతా: ఈ పథకం కనీసం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. వడ్డీ రేటు సంవత్సరానికి 4 శాతం. ఇది బ్యాంకు ఖాతా లాగా పనిచేస్తుంది. అలాగే తక్కువ వడ్డీ రిస్క్‌తో సురక్షితమైన పొదుపు ఎంపిక. ఒక వ్యక్తికి ఒకసారి మాత్రమే ఖాతా తెరవడానికి అనుమతి ఉంది. మన వరుసగా మూడు సంవత్సరాలు చెల్లించకపోతే, ఖాతా రద్దు అవుతుంది. సంబంధిత పత్రాలను సమర్పించడం ద్వారా మీ ఖాతాను కూడా పునరుద్ధరించవచ్చు.

1 / 6

రికరింగ్ డిపాజిట్ (%=ణ%): ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. కనీసం నెలకు రూ.100 చొప్పున 5 సంవత్సరాల పాటు చెల్లించాలి. మన ఆదాయం ఆధారంగా నెలవారీ ఎంత చెల్లించాలో నిర్ణయించుకోవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. నెలవారీ ఆదాయంపై ఆధారపడే మధ్యతరగతి కుటుంబాలకు అనువైన నెలవారీ పొదుపు పథకం ఇది. ఈ పథకంలో చేరిన 1 సంవత్సరం తర్వాత మీరు ఖాతాలోని మొత్తంలో 50 శాతం వరకు పొందవచ్చు. ఈ పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేసి మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు. రికరింగ్ డిపాజిట్ (%=ణ%): ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. కనీసం నెలకు రూ.100 చొప్పున 5 సంవత్సరాల పాటు చెల్లించాలి. మన ఆదాయం ఆధారంగా నెలవారీ ఎంత చెల్లించాలో నిర్ణయించుకోవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. నెలవారీ ఆదాయంపై ఆధారపడే మధ్యతరగతి కుటుంబాలకు అనువైన నెలవారీ పొదుపు పథకం ఇది. ఈ పథకంలో చేరిన 1 సంవత్సరం తర్వాత మీరు ఖాతాలోని మొత్తంలో 50 శాతం వరకు పొందవచ్చు. ఈ పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేసి మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు.

2 / 6

టైమ్ డిపాజిట్: ఈ పథకం కాలపరిమితిని బట్టి, సంవత్సరానికి 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తుంది. అలాగే, మీరు 5 సంవత్సరాల ప్రణాళికలో చేరితే సెక్షన్ 80%జ% కింద మీకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ పథకం బ్యాంకులతో సమానంగా వడ్డీని అందిస్తుంది. 6 నెలల తర్వాత అవసరమైతే మీరు కొంత మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ దానిపై వడ్డీ వసూలు చేస్తారు.

టైమ్ డిపాజిట్: ఈ పథకం కాలపరిమితిని బట్టి, సంవత్సరానికి 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తుంది. అలాగే, మీరు 5 సంవత్సరాల ప్రణాళికలో చేరితే సెక్షన్ 80%జ% కింద మీకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ పథకం బ్యాంకులతో సమానంగా వడ్డీని అందిస్తుంది. 6 నెలల తర్వాత అవసరమైతే మీరు కొంత మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ దానిపై వడ్డీ వసూలు చేస్తారు.

3 / 6

నెలవారీ ఆదాయ పథకం: మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి, స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఇది ఒక అవకాశం. ఈ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని సంపాదిస్తుంది. రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతా కలిగి ఉండాలనుకునే వారు గరిష్టంగా రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

నెలవారీ ఆదాయ పథకం: మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి, స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఇది ఒక అవకాశం. ఈ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని సంపాదిస్తుంది. రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతా కలిగి ఉండాలనుకునే వారు గరిష్టంగా రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

4 / 6

సుకన్య సమృద్ధి యోజన: తమ ఆడపిల్ల చదువు, వివాహం కోసం ప్రణాళిక వేసుకునే వ్యక్తులకు అనుకూలం ఈ పథకం తీసుకోవచ్చు. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లల కోసం తల్లి లేదా తండ్రి ఈ స్కీమును ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. వడ్డీ రేటు సంవత్సరానికి 8.2 శాతం. ఈ స్కీమ్‌లో మీరు రూ.250 నుంచి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ స్కీమ్ కాల వ్యవధి 21 సంవత్సరాలు.




సుకన్య సమృద్ధి యోజన: తమ ఆడపిల్ల చదువు, వివాహం కోసం ప్రణాళిక వేసుకునే వ్యక్తులకు అనుకూలం ఈ పథకం తీసుకోవచ్చు. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లల కోసం తల్లి లేదా తండ్రి ఈ స్కీమును ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. వడ్డీ రేటు సంవత్సరానికి 8.2 శాతం. ఈ స్కీమ్‌లో మీరు రూ.250 నుంచి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ స్కీమ్ కాల వ్యవధి 21 సంవత్సరాలు.

5 / 6

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్: దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఉత్తమ ఎంపిక. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. అవసరమైన సమయంలో నిర్దిష్ట మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి ఈ ప్లాన్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ పథకంలో కనీస మొత్తం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా రూ. 15 సంవత్సరాలకు 1.5 లక్షలు.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్: దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఉత్తమ ఎంపిక. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. అవసరమైన సమయంలో నిర్దిష్ట మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి ఈ ప్లాన్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ పథకంలో కనీస మొత్తం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా రూ. 15 సంవత్సరాలకు 1.5 లక్షలు.

# దంత్ కాంతికి ప్రజల్లో ఎందుకంత క్రేజ్! ఇతర టూత్‌పేస్ట్‌లకు దీనికి తేడా ఏంటంటే..?




పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్‌లలో ఒకటి. దీనికి కారణం బాబా రాందేవ్ బ్రాండ్ ఇమేజ్, ఆయుర్వేద సంబంధితత, దంతాలను శుభ్రపరచడం, బలోపేతం చేయడం. సర్వే ప్రకారం, 89 శాతం మంది దీనికి విశ్వసనీయతను కలిగి ఉన్నారు. బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ కంపెనీ పతంజలి ఆయుర్వేద 'దంత్ కాంతి' టూత్‌పేస్ట్ నేడు భారతదేశంలోని అతిపెద్ద బ్రాండ్‌లలో ఒకటి. నేడు దాని మార్కెట్ విలువ రూ.500 కోట్లకు పైగా ఉంది. సాధారణ ఇళ్లలో కనిపించే ఈ టూత్‌పేస్ట్‌ను ప్రజలు ఎందుకు ఇష్టపడతారనే దానిపై ప్రజలు చాలా ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చారు. పతంజలి దంత్ కాంతి సంస్థ తొలి ఉత్పత్తులలో ఒకటి. గతంలో ఇది టూత్ పౌడర్ గా ఉండేది, తరువాత దీనికి టూత్ పేస్టు రూపం ఇచ్చారు. ఇది మాత్రమే కాదు, పతంజలి టూత్‌పేస్ట్ మార్కెట్లో ఎంత మార్పు తెచ్చిందంటే, దేశంలోని ఇతర %ఖీవీజ+% కంపెనీలు ఆయుర్వేద ఆధారిత టూత్‌పేస్ట్‌ను విడుదల చేయాల్సి వచ్చింది. అందువల్ల దీన్ని ఇష్టపడిన వ్యక్తులు దానికి వివిధ కారణాలను చెప్పారు.

### బ్రాండ్ ఇమేజ్ కారణంగా పెరిగిన నమ్మకం

పతంజలి ఆయుర్వేద బ్రాండ్ అంబాసిడర్ దాని వ్యవస్థాపకుడు బాబా రాందేవ్. పతంజలి దంత్ కాంతిని ప్రజల్లో ప్రాచుర్యం పొందడంలో ఆయన ఇమేజ్ చాలా సహాయపడింది. ఒక సర్వే ప్రకారం, 89 శాతం మంది పతంజలి దంత్ కాంతి బ్రాండ్ లాయల్టీ కోసం దానిని ఎంచుకుంటున్నారు. పతంజలి దంత్ కాంతికి చాలా మంది రిపీట్ కస్టమర్లు లేదా రిపీట్ యూజర్లు ఉన్నారని ఇది స్పష్టంగా చూపిస్తుంది. ఇది మాత్రమే కాదు, పతంజలి పట్ల బ్రాండ్ విధేయత 89 శాతం. ఇతర టూత్‌పేస్ట్ బ్రాండ్‌లకు ఈ లాయల్టీ 76 శాతం మాత్రమే. ఇది మాత్రమే కాదు, పతంజలి దంత్ కాంతిని కొనుగోలు చేయాలనే నిర్ణయం తీసుకోవడంలో బాబా రామ్‌దేవ్ ఇమేజ్ (బ్రాండ్ అంబాసిడర్) ఎంత ప్రభావాన్ని చూపుతుంది. దీనికి సంబంధించి 58 శాతం మంది బ్రాండ్ అంబాసిడర్ ఇమేజ్ చూసిన తర్వాత పతంజలి దంత్ కాంతిని కొనుగోలు చేయడానికి ప్రేరణ పొందారని నమ్ముతున్నారు. ఇతర బ్రాండ్లకు ఇది 32 శాతం.

### జనాలకు దంత్ కాంతి ఎందుకు ఇష్టం?

పతంజలి దంత్ కాంతిలో ప్రజలకు ఇష్టమైనది ఏంటి అని ఆలోచిస్తే.. ఒక సర్వే ప్రకారం.. 41 శాతం మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎందుకంటే ఇది ఆయుర్వేదమైనది. 22 శాతం మంది దంతాలను తెల్లగా చేస్తుందని, 22 శాతం మంది దంతాలను బలోపేతం చేస్తుందని దీన్ని ఇష్టపడతారు. అయితే 15 శాతం మంది తాజా శ్వాస కోసం దీన్ని ఇష్టపడతారు. దంత్ కాంతిని ఉపయోగించిన తర్వాత వారి అనుభవానికి సంబంధించి సర్వే చేయబడిన వారిలో 36 శాతం మంది దానితో సంతృప్తి చెందినట్లు కనుగొనబడింది. అయితే 31 శాతం మంది చాలా సంతృప్తి చెందారు. ఇతర బ్రాండ్ల సంతృప్తి స్థాయి 30 శాతం ఉండగా, అధిక సంతృప్తి చెందిన వ్యక్తుల సంఖ్య 34 శాతంగా ఉంది. రెండింటికీ నిర్ణయించుకోలేని స్థితిలో ఉన్న వారి సంఖ్య 21-22 శాతం.

# దిగొస్తున్న పసిడి.. ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే?

నేడు మే 26న భారతదేశ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.9,807లుగా ఉంది. అదే విధంగా 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,989లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.7,355లు పలుకుతోంది. ఇకపోతే, దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. అటువంటి పరిస్థితిలో మీరు బంగారం, వెండి కొనాలని ఆలోచిస్తుంటే, లేదా బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్టయితే..ఇది మీకు సరైన సమయం అని చెప్పాలి. ఎందుకంటే%శా%ప్రస్తుతం పసిడి పరుగులకు చిన్న కళ్లెంపడినట్టుగా కనిపిస్తుంది. బంగారం, వెండి ధరలు ఏ రోజు కారోజు తగ్గినట్టే తగ్గి మళ్లీ అమాంతంగా పెరిగిపోతున్నాయి. కానీ, మే 26న గోల్డ్ రేట్ కాస్త దిగొచ్చింది. భారతదేశ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు కొనుగోలుదారులకు కాస్త ఊరటనిస్తున్నాయి. ఈరోజు ఇక్కడ బంగారం ధరలు తగ్గాయి. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. స్వల్ప హెచ్చుతగ్గులు మినహా సామాన్యులకు అందనంత ఎత్తులోనే పుత్తడి ధరలు ఉంటున్నాయి. నేడు మే 26న భారతదేశ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.9,807లుగా ఉంది. అదే విధంగా 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,989లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.7,355లు పలుకుతోంది.

### దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..

ఉల్లి ఆకులలోని ఆరోగ్య రహస్యం తెలిస్తే.. అస్సలు విడిచిపెట్టరు..!

స్విట్జర్లాండ్‌లో దారుణం.. మంచుకొండల్లో ఐదుగురు స్కీయర్లు మృతి

ఇదెక్కడి ఘోరం.. చికెన్ ముక్క ఇరుక్కుని మహిళ మృతి



**వార్నీ.. ఏకంగా పెళ్లి కొడుకునే కిడ్నాప్ చేసిన డ్యాన్సర్లు..కారణం**

చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,040, 24 క్యారెట్ల ధర రూ.98,220 గా ఉంది.

హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల రేటు రూ.98,070 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

ఇకపోతే, భారతదేశ మార్కెట్లో నేటి వెండి ధర గ్రాము రూ.110.80లుగా కాగా, కిలో వెండి ధర రూ1,10,800గా పలుకుతోంది.

# ఓటీపీ లేకుండానే మీ బ్యాంకు అకౌంట్ ఖాళీ.. కొత్త రకం మోసం



సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నారు. బ్యాంకులో భద్రత లోపం కూడా ఉండవచ్చు. అందుకే మీ డబ్బు, సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవడానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి. ఏదైనా తప్పుగా అనిపిస్తే వెంటనే బ్యాంకును, పోలీసులను సంప్రదించండి. మీ జాగ్రత్త మీ అతిపెద్ద ఆయుధం. బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో సైబర్ మోసం జరిగిన షాకింగ్ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ సైబర్ దుండగులు లేని ఒక వ్యక్తికి చెందిన రెండు బ్యాంకు ఖాతాల నుండి రూ.5,07,343 దొంగిలించారు. సైబర్ నేరస్థులు ఇప్పుడు తెలివైనవారుగా మారారు.

### అసలు విషయం ఏమిటి?

మహ్మద్ సమసుల్ ముజఫర్‌పూర్‌లోని మధురాపూర్ పటాహిలో నివసిస్తున్నాడు. అతనికి తెలియని నంబర్ నుండి కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి తనను తాను బంధన్ బ్యాంక్ ఉద్యోగిగా పరిచయం చేసుకున్నాడు. అలాగే తన పూర్తి చేయడానికి తన ఆధార్, పాన్ కార్డ్ వివరాలు అవసరమని చెప్పాడు. ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. తాను బ్యాంకుకు వెళ్లి చేస్తానని చెప్పాడు. అయినప్పటికీ, ఎటువంటి లేకుండా, మోసగాళ్లు అనేక విడతలుగా వారి ఖాతాల నుండి రూ.5 లక్షలకు పైగా విత్‌డ్రా చేసుకున్నారు.

### ఈ మోసాన్ని ఎలా నివారించాలి?

సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నారు. బ్యాంకులో భద్రత లోపం కూడా ఉండవచ్చు. అందుకే మీ డబ్బు, సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవడానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి. ఏదైనా తప్పుగా అనిపిస్తే వెంటనే బ్యాంకును, పోలీసులను సంప్రదించండి. మీ జాగ్రత్త మీ అతిపెద్ద ఆయుధం. సైబర్ నేరస్థులు ఇప్పుడు %ూూ% లేకుండా కూడా మోసం చేయవచ్చు. మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా లేదా పాస్‌వర్డ్‌ను ఫోన్ లేదా ఇమెయిల్ ద్వారా ఎవరితోనూ పంచుకోవద్దు.

కలర్ తనిఖీ చేయండి. ఎవరైనా బ్యాంకు నుండి వచ్చామని చెప్పుకుంటే, బ్యాంకు అధికారిక నంబర్‌కు కాల్ చేయడం ద్వారా తనిఖీ చేయండి.

అకౌంట్ పై ఒక కన్నేసి ఉంచండి. మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను తనిఖీ చేస్తూ ఉండండి. ఈమెయిల్ హెచ్చరికలను ఆన్‌లో ఉంచండి.

మీకు ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయండి. మీకు ఏదైనా తెలియని కాల్ వస్తే లేదా ఏదైనా తప్పుడు లావాదేవీ జరిగినట్లు చూసినట్లయితే, బ్యాంకు, సైబర్ పోలీసులకు తెలియజేయండి.

ఆన్‌లైన్ బ్యాంకింగ్ కోసం బలమైన పాస్‌వర్డ్‌లు, రెండు-కారకాల ప్రామాణీకరణను ఉపయోగించండి.

# వారం రోజుల్లో ఆ టాటా ఈవీ కారు లాంచ్.. మైలేజ్ విషయంలో నో పోటీ..!

టాటా మోటర్స్ లవర్స్ ఎప్పటినుంచో ఆసక్తి ఎదురుచూస్తున్న ఈవీ ఎస్‌యూవీ హారియర్ గురించి కంపెనీ కీలక ప్రకటన చేసింది. ఈ ఈవీ కారు లాంచ్ తేదీని అధికారంగా ప్రకటించింది. భారతదేశంలో టాటా ఎలక్ట్రిక్ కార్లకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో అత్యంత అధునాతన ఫీచర్లతో హారియర్ ఈవీను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తామని పేర్కొంది. టాటా హారియర్ ఈవీ ఎస్‌యూవీ కారు జూన్ 3, 2025న ప్రారంభిస్తామని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఈ కారును ప్రవేశపెట్టారు. హారియర్ ఈవీ కంపెనీకు సంబంధించిన యాక్టి ఈవీ ప్లస్ ప్లాట్‌ఫారమ్‌పై నిర్మించారు. జాగ్వార్ ల్యాండ్ రోవర్‌తో కలిసి అభివృద్ధి చేసిన ఓమేగా ఆర్కిటెక్చర్ ఆధారంగా ఈ కారు పని చేస్తుంది. ఈ ఎస్‌యూవీ డ్యూయల్ మోటార్ ఆల్-వీల్ డ్రైవ్ సిస్టమ్‌ను పొందుతుంది. హారియర్ ఈవీ దాదాపు 500 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ముఖ్యంగా ఈ కారును ఓ సారి ఫుల్‌గా చార్జ్ చేస్తే దాదాపు 500 కిలోమీటర్లు మైలేజ్ ఇస్తుందని కంపెనీ మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రకటించింది. అయితే ఈ ఈవీ కారు బ్యాటరీ ప్యాక్‌నుకు సంబంధించిన సమాచారం పూర్తిగా వెల్లడించలేదు.

### ఫీచర్స్‌లో రారాజు

హారియర్ ఈవీ లుక్ ప్రస్తుత హారియర్ (ఐసీఈ వెర్షన్) లాగానే ఉంటుంది. కానీ ఈవీ వెర్షన్‌కు మాత్రం కొన్ని ప్రత్యేక ఎలిమెంట్స్ జోడించారు. ఈ కారు ముందు భాగంలో పూర్తి వెడల్పుతో డీఆర్‌ఎల్ స్ట్రిప్‌ను యాడ్ చేశారు. నిలువు స్లాట్‌లతో గ్రిల్, బ ం ఎ ం ల ం ఆకట్టుకుంటాయి. ఏరో స్టైల్ అల్లాయ్ వీల్స్, ఇంటిగ్రేటెడ్ ఎల్‌ఈడీ టెయిల్ లైట్ సెటప్, ఈవీ బ్యాడ్జింగ్, డ్యూయల్-టోన్ కలర్ ఆప్షన్ అమితంగా ఆకర్షిస్తున్నాయి. ఇక ఇంటీరియర్ విషయానికి వస్తే ఫ్లోటింగ్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఫోర్ స్పోక్ స్టీరింగ్ వీల్, డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, ఆర్కడే ఈవీఇంటర్‌ఫేస్‌తో యాప్‌లు, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటి ఫీచర్లు యూజర్లను ఆకట్టుకుంటాయిన కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ కారులో ముఖ్యంగా వెంటిలేటెడ్ ఎలక్ట్రిక్ అడ్జస్టబుల్ సీట్లు, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఆటో హోల్డ్, పనోరమిక్ సన్‌రూఫ్, జేబీఎల్, సరౌండ్ సౌండ్ సిస్టమ్, లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్, క్లౌడ్ ఆధారిత టెలిమాటిక్స్ వంటి ఫీచర్లు ఈ కారును ఇతర కారు నుంచి ప్రత్యేకంగా నిలుపుతున్నాయి.




### టాటా హారియర్ ఈవీ ధర

టాటా హారియర్ ఈవీ ధర రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఈవీ ఎస్‌యూవీ మహీంద్రా ఎక్స్‌యూవీ.ఈ9 వంటి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలతో నేరుగా పోటీపడుతుంది. ఇప్పటికే టియాగో ఈవీ, టైగోర్ ఈవీ, పంచ్ ఈవీ, నెక్సాన్ ఈవీ, కర్వ్ ఈవీ వంటి కార్లను రిలీజ్ చేసిన టాటా కంపెనీ ఈవీ కార్ల సరసన హారియర్ ఈవీ చేరనుంది. అలాగే టాటా కంపెనీ త్వరలో సయేరా ఈవీను కూడా ప్రారంభించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# వావ్.. తిన్న తర్వాత నడిస్తే ఇన్ని లాభాలా.? వెంటనే మొదలు పెట్టేయండి మరీ..!



ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతుంటారు..కానీ, ఇది మంచి అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు నడిస్తే ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. భోజనం తర్వాత నడక బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తిన్న వెంటనే నడవడం వల్ల క్యాలరీలు తగ్గిపోతాయి. ఇలా చేయడం వల్ల బరువు పెరగకుండా ఉంటారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది గుండెను బలపర్చడమే కాకుండా హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జీర్ణ ఆరోగ్యం కూడా బాగుంటుంది పోషకాలు అందుతాయి. తిన్న తర్వాత నడవడం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ కూడా హఠాత్తుగా పెరగకుండా ఉంటుంది. తిన్న తరువాత వాకింగ్ చేయటం వల్ల ఆహారం కూడా తేలిగ్గా జీర్ణం అయిపోతుంది. రక్త ప్రసరణ కూడా మెరుగవుతుంది. తద్వారా మీ గుండె ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు.

# కేంద్రం బిగ్ షాక్.. ఈ నంబర్లపై యూపీఐ




## లావాదేవీలు నిలిపివేత!

ఒక వ్యక్తి అంత హై-రిస్క్ మొబైల్ నంబర్‌లో యూపీఐ లావాదేవీ చేయడానికి వెళితే, ఆ యూపీఐ యాప్ ఆటోమేటిక్‌గా ఆ లావాదేవీలన్నింటినీ ఆపి బ్లాక్ చేస్తుంది. కస్టమర్‌కు మరో హెచ్చరిక సందేశం పంపిస్తుంది. అలాగే యూపీఐ ద్వారా మీడియం-రిస్క్.. భారత ప్రభుత్వం ఒక పెద్ద ప్రకటన చేసింది. ఇప్పటి నుండి అనేక మొబైల్ నంబర్లకు చెల్లింపులు చేయలేరు. దేశంలోని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆర్థిక మోస ప్రమాద సూచిక సాంకేతికతను ప్రవేశపెట్టింది. ఈ సేవ అన్ని మొబైల్ నంబర్‌లను విశ్లేషిస్తుంది. వాటిలో ఇది అధిక-రిస్క్ మొబైల్ నంబర్‌లపై యూపీఐ లావాదేవీలను బ్లాక్ చేస్తుంది. దేశంలో ఆర్థిక నేరాలను గుర్తించి నిరోధించడానికి ఈ కొత్త సాధనాన్ని రూపొందించామని ప్రభుత్వం తెలిపింది. 'దేశంలో సురక్షితమైన ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి రూపొందించబడిన ఒక పెద్ద డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లో ఈ కొత్త వ్యవస్థ భాగం' అని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు యూపీఐ లావాదేవీల నష్టాలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. వీటిలో ఫ్రశీఅవూవ, దీఫ్ఠుతీఖూ, వంటి పెద్ద కంపెనీలు ఉన్నాయి. భారతదేశంలోని మొత్తం యూపీఐ లావాదేవీలలో 90 శాతం ఈ ప్లాట్‌ఫామ్‌లకే పరిమితం అయ్యాయి. ఈ ఎఫ్‌ఆర్‌ఐ వ్యవస్థ ప్రాథమికంగా ఏదైనా సైబర్ నేరంలో పాల్గొన్న లేదా ధృవీకరణ ప్రక్రియకు ప్రమోట్ చేయబడని లేదా నియంత్రణ సంస్థ నియమాలను ఉల్లంఘించిన మొబైల్ నంబర్‌లను గుర్తిస్తుందని టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సాంకేతికత ఈ సంఖ్యలన్నింటినీ రిస్క్ ఆధారంగా ఈ క్రింది విధంగా విభజిస్తుంది. మీడియం, హై, సీరియస్‌లీ హై. ఈ విభజన నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటా (%ఖూ×% లావాదేవీలు) ప్రకారం జరుగుతుందని తెలిపింది. ఈ విభజన జాబితా అన్ని వాటాదారులకు రియల్-టైమ్ ప్రాతిపదికన పంపిస్తుంది. ప్రమాదకర మొబైల్ నంబర్లను త్వరగా గుర్తించడం సులభం అవుతుంది. ఒక వ్యక్తి అంత హై-రిస్క్ మొబైల్ నంబర్‌లో యూపీఐ లావాదేవీ చేయడానికి వెళితే, ఆ యూపీఐ యాప్ ఆటోమేటిక్‌గా ఆ లావాదేవీలన్నింటినీ ఆపి బ్లాక్ చేస్తుంది. కస్టమర్‌కు మరో హెచ్చరిక సందేశం పంపిస్తుంది. అలాగే యూపీఐ ద్వారా మీడియం-రిస్క్ నంబర్‌కు డబ్బు పంపేటప్పుడు కస్టమర్‌లకు హెచ్చరిక సందేశం పంపిస్తుంది. లావాదేవీని మాన్యువల్‌గా పూర్తి చేయమని అడుగుతారు.

# ఇండియన్ స్టారప్‌తో జతకట్టిన యమహా..



## త్వరలో ఈవీ రంగంలోకి ఎంట్రీ?

భారతదేశంలో ఈవీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. ప్రతి నెలా ఏదో ఓ కంపెనీ కొత్త ఈవీ స్కూటర్‌ను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తుంది. దేవంలో టాప్ మోటర్ కంపెనీలుగా వెలుగొందుతున్న అన్ని కంపెనీ తమ ఈవీ వెర్షన్లను లాంచ్ చేశాయి. ఈ నేపథ్యంలో యమహా కూడా ఈవీ వెర్షన్ లాంచ్ చేసేందుకు భారతీయ స్టార్టప్ కంపెనీ రివర్ ఇండీతో జతకట్టింది. యమహా కంపెనీ త్వరలో రివర్ ఇండి ఆధారంగా సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని నిపుణులు చెబతున్నారు. రాబోయే యమహా ఈవీకు ఆర్‌వై 01 అనే కోడే నేమ్ కూడా ఉంది. రివర్ ఇండి ఈవీ స్కూటర్ మాదిరిగానే బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ, పవర్ ట్రెయిన్‌ను ఉపయోగిస్తుందని పలు నివేదికల ద్వారా స్పష్టమైంది. జపాన్‌కు చెందిన యమహా మోటార్ కంపెనీ ఫిబ్రవరి 2024లో రివర్ ఇండి కంపెనీ సుమారు 40 మిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టింది. రివర్ ఇండీ భాగస్వామ్యంతో కొత్త యమహా ఆర్‌వై01 ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ పండుగ సీజన్‌తో ఉత్పత్తి ప్రారంభించి ఈ సంవత్సరం చివరి నాటికి లాంచ్ అవుతుందని భావిస్తున్నారు. ఈ కొత్త ఈవీ భారతదేశం, అమెరికా, యూరప్లోని యమహా గ్లోబల్ ఇంజనీరింగ్ బృందాలు అభివృద్ధి చేస్తున్నాయి. యమహా డిజైన్ మరియు బ్రాండ్ ఎథోస్‌తో వచ్చే ఈ స్కూటర్ లాంచ్ అయినా ఇంజనీరింగ్, టెస్టింగ్, పరిశోధన, అభివృద్ధి, అన్నీ రివర్ కంపెనీ ద్వారా నిర్వహిస్తారు. డిజైన్ ఫైనల్ అయిన తర్వాత యమహా ఆర్‌వై ఈవీ స్కూటర్‌ను బెంగళూరులోని రివర్ కంపెనీ తయారు చేస్తుంది. ఇక్కడి నుంచే ఈ స్కూటర్ ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేస్తారు. దీని వల్ల దేశంలో ఉత్పత్తి పరిమాణం పెరుగడంతో ఖర్చులు నియంత్రణలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు యమహా వంటి గ్లోబల్ కంపెనీ పవర్ ట్రెయిన్, ఇంజనీరింగ్, బ్యాటరీ ఇంటిగ్రేషన్, టెస్టింగ్తో కూడిన భారతీయ ఎలక్ట్రిక్ వాహన స్టార్టప్‌ను విశ్వసించడం శుభపరిణామమని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల కోసం పెరుగుతున్న పరిశోధన, అభివృద్ధి, తయారీ సామర్థ్యాలకు నిదర్శనంగా ఈ భాగస్వామ్యంగా సాక్ష్యంగా నిలుస్తుందని

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com